# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 208 | శుక్రవారం 25-7-2025 | పేజీలు : 12 | వెల-3






# అమరావతిపై కక్షతో.. సింగపూర్‌పై బురద

జగన్ నిర్వాకం వల్ల ఆ దేశంతో సంబంధాలు దెబ్బతిన్నాయ్: సీఎం

అవినీతిరహిత దేశాల్లో సింగపూర్‌ది మూడో స్థానం

అలాంటి దేశంపై స్వార్థరాజకీయంతో ఆరోపణలు

సత్సంబంధాల పునరుద్ధరణకే అక్కడికి వెళ్తున్నా

రాష్ట్రంలో పెట్టుబడులకు వారిని ఆహ్వానిస్తాం

వైసీపీ ఎన్ని తప్పుడు మెయిల్స్ పంపినా

రూ.9 వేల కోట్లు సేకరించాం

ఆ పార్టీ కుట్రలను ఇన్వెస్టర్లు నమ్మడం లేదు

అక్రమ కట్టడాలను నిర్మించేటప్పుడే కూల్చేయాలి

అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మంత్రివర్గ సహచరులతో చంద్రబాబు 2లో

రాజధాని అమరావతిపై కక్షతో జగన్ సింగపూర్‌పైనా బురదచల్లారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఇప్పుడు సింగపూర్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'రాష్ట్రం విడిపోయినప్పుడు విభజిత రాష్ట్రానికి అన్ని వనరులతో రాజధాని నిర్మించాలని తాపత్రయపడ్డాం. సింగపూర్ వంటి దేశాల సలహాలు, సూచనలు కోరాం. మనం చూపిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం రాజధాని ప్రాంతంలో సీడ్ కేపిటల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చింది. ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసి దానిని వెళ్లగొట్టింది. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా తమ ప్రతిష్ఠకు భంగం కలిగిందని సింగపూర్ ప్రభుత్వం ఆవేదన చెందింది. ఇలాంటి పరిణామాలు రాష్ట్ర ఇమేజ్‌నూ దెబ్బతీస్తాయి. జగన్ నిర్వాకంతో దెబ్బతిన్న రాష్ట్ర ఇమేజ్‌ను సరిచేయడంతోపాటు సింగపూర్ ప్రభుత్వంతో సంబంధాలను పునరుద్ధరించుకోవాలన్న ఉద్దేశంతో సింగపూర్ పర్యటనకు వెళ్తున్నాం' అని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రధానంగా రాజధాని నిర్మాణంలో సింగపూర్ సహకారం, ఏపీఎండీసీ బాండ్లు ఎవరూ కొనకుండా వైసీపీ పన్నిన కుయుక్తుల గురించి సహచరులకు ఆయన వివరించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని.. సీడ్ కేపిటల్ తప్ప ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి ప్రాజెక్టుల్లో భాగస్వాములయ్యేందుకు సింగపూర్ ప్రభుత్వం సుముఖంగా ఉందని చెప్పారు. సీడ్ కేపిటల్‌పై సింగపూర్ ఎందుకు విముఖత చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నించినప్పుడు సీఎం జవాబిస్తూ.. 'అవినీతిరహిత దేశాల జాబితాలో సింగపూర్ 3వస్థానంలో ఉంది. అలాంటి దేశంపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసింది. అమరావతిపై కక్షతో సీడ్ కేపిటల్ విషయంలో ఆ దేశ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆరోపించడంతో అటువైపు రావడానికి వారు సుముఖత చూపడం లేదు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మాత్రం సుముఖంగా ఉన్నారు. నా పర్యటనలో పెట్టుబడులు పెట్టేందుకు వారిని ఆహ్వానిస్తా' అని తెలిపారు.

**వైసీపీ కుట్రలు విఫలం..** ఏపీ బ్రాండ్ పునరుద్ధరణలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. జగన్ వెళ్లగొట్టిన పెట్టుబడిదారులందరిలో నమ్మకం పెంచి.. తిరిగి తీసుకొస్తున్నామని తెలిపారు. వైసీపీ దుష్ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మడం లేదని.. ఏపీఎండీసీ బాండ్లకు వచ్చిన స్పందనే ఇందుకు నిదర్శనమని తెలిపారు.



# జనం ఆరోగ్యంతో జగన్ చెలగాటమాడారు

అమ్మకాలు నగదు లావాదేవీల్లోనే ఎందుకు? దీనికి జగన్ సూటిగా జవాబు చెప్పాలి

వివేకా గుండెపోటుతో చనిపోయారని తన చానల్‌లో ఎందుకు ప్రసారం చేశారో కూడా జగన్ నోరు విప్పాలి

సిట్ దర్యాప్తు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది

ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజం 2లో





మద్యం కుంభకోణం కేవలం మూడున్నర వేల కోట్ల అవినీతి కాదని, అది లక్ష కోట్ల స్కాం అని పీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. ఇదో పెద్ద ఆర్థిక నేరమని ఆమె వ్యాఖ్యానించారు. దేశమంతా డిజిటల్ పేమెంట్స్ చేయాలంటూ ప్రచారం చేస్తుంటే, రాష్ట్రంలో మద్యం అమ్మకాలు మాత్రం

# 'తల్లికి వందనం'.. ప్రై'వేటు'



ఆర్టీఈ ప్రవేశం పథకానికి అనర్హత!

కార్పొరేట్ పాఠశాలలకు పేద విద్యార్థులు ఎంపిక

చేర్చుకోడానికి యాజమాన్యాలు వెనుకంజ

మరి కొందరు విద్యార్థుల నిరాసక్తత

అయినప్పటికీ ఆర్టీఈ జాబితాలో విద్యార్థులు

తల్లుల ఖాతాలో జమ కాని వందనం సొమ్ము

స్పష్టత ఇవ్వలేకపోతున్న అధికారులు 2లో

తాడేపల్లిగూడెంలో డి.రుషికేశ్ ఒకటో తరగతిలో చేరాడు. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) కింద రుషికేశ్ దరఖాస్తు చేయకున్నా ప్రైవేటు పాఠశాలలో సీటు కేటాయించారు. ఫలితంగా తల్లికి వందనం పథకాన్ని హెూల్డ్‌లో పెట్టారు. రుషికేశ్ తల్లి స్వాతి సచివాలయం, మునిసిపల్ అధికారుల వద్దకు తిరిగినా ఫలితం లేదు. దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వలేకపోయారు. రుషికేశ్ అన్న తనూష్‌కు మాత్రం తల్లికి వందనం సొమ్ము రూ.13వేలు స్వాతి ఖాతాలో పడింది. ఒకరికంటే ఎక్కువ మంది పిల్లలున్న వారికి ఆర్టీఈ పేరుతో సొమ్ములు పడలేదు. జిల్లాలో 1261 మంది పేద విద్యార్థులకు ఆర్డీఈలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో సీట్లు కేటాయించారు. సీట్లు మంజూ రైనా చేర్చుకోవడానికి కొన్ని పాఠశాలలు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం ట్యూషన్ ఫీజు తక్కువగా చెల్లిస్తుందన్న ఉద్దేశంతో యాజమాన్యాలు ఏదొక కారణం చూపుతూ విద్యార్థులను చే ర్చుకోవడం లేదు. కిలో మీటరు పరిధిలో లేరంటూ తాడేపల్లి గూడెంలో ఒక ప్రైవేటు పాఠశాల ఆర్టీఈలో సీటు లభించిన విద్యార్థిని చేర్చుకోవడానికి నిరాకరించింది. భీమవరంలో ఫీజు లు అధికం కావడంతో కార్పొరేట్ పాఠశాలలు ససేమిరా అంటు న్నాయి. అక్కడ సీటు లభించినాసరే విద్యార్థులు చేరడానికి

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!:



2లో

మంగళగిరిలో టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు

ప్రతిఏటా 4 వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ

అధికారులతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష





# మీ భూమి పోర్టల్‌కు లాగిన్

భూముల సమాచారం తెలుసుకునేందుకు రైతుల అవస్థలు

వెబ్‌ల్యాండ్ సకాలంలో తెరుచుకోని భూముల వివరాలు

నెట్ సెంటర్ల వద్ద గంటల కొద్దీ నిరీక్షణ 2లో

భూములకు సంబంధించి 1బీ తీయాలన్నా.. అడంగల్ కావాలన్నా.. ఎఫ్ఎంబీ అవసరం పడినా.. ఆన్‌లైన్ సెంటర్‌కు వెళ్లి నిమిషాల్లో పొందేవారు. ఇప్పుడు అంత ఈజీ కాదు. మీభూమి పోర్టల్ ఓపెన్ చేయాలంటే ముందుగా ఫోన్ నెంబరు నమోదు చేయాలి. తరువాత క్యాప్చ వస్తుంది. ఎంటర్ చేసిన తర్వాత ఫోన్ నెంబరుకు ఓటీపీ వస్తుంది. ఆ తర్వాతే వెబ్‌ల్యాండ్ తెరుచుకుంటుంది. నెట్ వేగం లేకపోయినా పని జరగదు. గ్రామాల్లో ఈ ప్రక్రియంతా జరగడానికి చాలా సమయం తీసుకుంటోంది. దీంతో రైతులు అవస్థలు పడుతున్నారు. మీభూమి పోర్టల్‌కు లాగిన్ ఆప్షన్ పెట్టడంతోనే ఈ కష్టాలు మొదలయ్యాయి.రైతులు తమ భూమి వివరాలను ఇదివరకు ఆన్‌లైన్‌లో మీ భూమి పోర్టల్ ద్వారా ఇంటి వద్దే తెలుసుకునేవారు. ఫోన్‌లో కాని కంప్యూటర్ ద్వారా కాని క్షణంలో తెలుసుకునేవారు. పబ్లిక్ డొమైన్‌లో ఇప్పటివరకూ సులువుగా పని జరిగేది.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్



2లో

బీసీలబిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్

**ఢిల్లీ:( నపల్లె వెలుగు** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే (%ాజుజుజూజ%) జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు. సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేసిన రెండు బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని సీఎం గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ముస్లింలను సాకుగా చూపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం సవాల్ విసిరారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఇక ముందు అమలు చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే తెలంగాణలో ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నామని తెలిపారు. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని సీఎం పేర్కొన్నారు. సర్వే వివరాలను శాసనసభ ముందుంచామని%ొ% దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారని సీఎం చెప్పారు. తెలంగాణలో 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందమని ప్రకటించారని.. తెలంగాణలో ఇదో కొత్త పరిణామమని అన్నారు. సర్వే వివరాలను స్వతంత్ర నిపుణుల సలహా కమిటీకి ఇచ్చామని, వారు దానిపై చర్చించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ నివేదికను మంత్రివర్గంలో చర్చించి శాసనసభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. సర్వే చేసినప్పటికీ వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదని%ొ% అది వ్యక్తిగత డేటా ప్రైవసీ యాక్ట్‌కు విరుద్ధమని సీఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. కుల గణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన చేపట్టమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టాక తమను అనుసరిస్తూ కుల గణనకు గెజిట్ విడుదల చేసిందన్నారు.. తెలంగాణ వేసిన రోడ్ మ్యాప్‌ను దేశవ్యాప్తంగా కుల గణన సేకరణకు కేంద్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని తెలంగాణలో ప్రకటించారని, ఆయన ప్రకటించినట్లుగానే తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపట్టామని తెలిపారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్ట్‌గా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు బిల్లుల రద్దు విషయంలోనూ తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రద్దు చేయించామని, కుల గణన విషయంలో తమ మార్గంలో నడిచేలా చేశామని సీఎం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలి:** ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారని, సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారని సీఎం అన్నారు. బీసీ నేతగా ఉన్న సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారని,

బీజేపీ బీసీలకు అన్యాయం చేసిందని సీఎం విమర్శించారు. దత్తాత్రేయ గవర్నర్ పదవీ కాలం కూడా ముగిసిపోయిందన్నారు. బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అయితే ఉప రాష్ట్రపతి ఎన్నికలో అంతిమ నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానిదేనని, తనను అవకాశం ఉంటే దత్తాత్రేయకు మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తానని సీఎం ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే విషయాన్ని తీవ్రంగానే పరిశీలిస్తున్నామని మరో ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి బదులిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖలు) షబ్బీర్ అలీ, హర్కార వేణుగోపాల రావు (ప్రొటోకాల్, ప్రజా సంబంధాలు), ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అమరావతిపై కక్షతో.. సింగపూర్‌పై బురద

**భవన క్రమబద్ధీకరణపై చట్టం** ఎల్ఆర్ఎస(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకున్నా.. బీపీఎస(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) విషయంలో మరింత అధ్యయనం చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. బీపీఎసను అమలు చేస్తే అక్రమంగా భవన నిర్మాణాలు చేసే వారిలో భయం ఉండదని, తన నియోజకవర్గ పరిధిలో 160 గజాల్లో ఆరు అంతస్థులు కట్టేశారని, ఇలాంటి వాటికి బీపీఎస్ ద్వారా లబ్ధి చేకూరితే అక్రమ కట్టడాలను ప్రభుత్వమే ప్రోత్సహించినట్లు అవుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. దీనికి సీఎం కూడా అంగీకరించారు. పకడ్బందీగా అధ్యయనం చేయాలని.. మనం అమలు చేసేదే చివరి బీపీఎస్ కావాలని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లులేని పేదలు ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పేదలకు సెంటు పట్టాల పేరుతో వారిని దగా చేసి కోట్లాది రూపాయల దోపిడీకి పాల్పడిందని కానీ మనం పేదలు గౌరవప్రదంగా ఉండేందుకు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాన్ని ఇద్దామని.. ఈ దిశగా మంత్రులు దృష్టి సారించాలని సూచించారు. వెనుకబడిన జిల్లాలు, నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టిపెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఆయా జిల్లాల్లో వనరుల ఆధారంగా ప్రాజెక్టులు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలన్నారు. క్వాంటమ్ వ్యాలీ మాదిరి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా రాష్ట్రం అందరికంటే ముందుండాలని, ఇలాంటి విషయాలపై మంత్రులు తాజా సమాచారంతో అప్‌డేట్‌గా ఉండాలని సూచించారు.

**'హరిహర వీరమల్లు' విజయంపై పవన్ కల్యాణ్‌కు అభినందనలు** మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత సహచర మంత్రులతో కలిసి చంద్రబాబు భోజనం చేశారు. భేటీకి ముందు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పిలిచి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. ఆయన నటించిన 'హరిహరవీరమల్లు' విజయవంతంగా ప్రదర్శితమవుతోందని ప్రశంసించారు. లోకేశ్ కూడా సినిమా విజయంపై అభినందనలు తెలుపడంతో పవన్ కల్యాణ్ ఆయన్ను ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు.

## జనం ఆరోగ్యంతో జగన్ చెలగాటమాడారు

నగదు లావాదేవీల్లోనే ఎందుకు చేశారో వైసీపీ అధినేత జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. పన్ను రహిత మద్యాన్ని భారీగా అమ్మడం కోసమే నగదు లావాదేవీల్లో విక్రయాలు చేశారని షర్మిల అన్నారు. ఇది లక్ష కోట్ల రూపాయల స్కాం అని ముఖ్యమంత్రి చంద్రబాబే అసెంబ్లీలో ప్రకటించిన శ్వేతపత్రంలో పేర్కొన్నారని షర్మిల గుర్తు చేశారు. ఇప్పుడు మూడున్నర వేల కోట్ల రూపాయల అక్రమాలని చెబుతున్నారని దీనిపై ప్రభుత్వం స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన మద్యం బ్రాండ్లను ప్రోత్సహించిన జగన్ ప్రభుత్వం తీరుతో లక్షలాది మంది... కిడ్నీ, లివర్‌లు చెడిపోవడం, నరాల బలహీనత తదితర వ్యాధులకు గురయ్యారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 30 వేల మంది నాసిరకం మద్యం తాగి అనారోగ్యానికి గురై ప్రాణాలు పోగొట్టుకున్నారని ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయని షర్మిల అన్నారు. దీనిపై సిట్ ఎందుకు దృష్టి పెట్టడం లేదని ఆమె ప్రశ్నించారు. ట్రస్టెడ్ కంపెనీల లిక్కర్‌ను ఎందుకు నిషేధించారో ప్రజలకు తెలియాల్సి ఉందని అన్నారు. తనకు అనుకూలమైన విషయాలను మాత్రమే మాట్లాడే జగన్... రుషికొండను ఎందుకు తవ్వారో.. భవనాలు ఎందుకు కట్టారో ఏనాడూ చెప్పలేదని షర్మిల వ్యాఖ్యానించారు. వివేకానందరెడ్డి హత్య విషయంలోనూ సాక్షి పత్రిక గుండెపోటు అని చెబితే.. దానిపై కూడా జగన్ ఏనాడూ నోరు విప్పలేదని, గంగవరం పోర్టును ఎందుకు అదానీకి అమ్మారని ప్రశ్నిస్తే ఆయన సమాధానం చెప్పలేదని షర్మిల ధ్వజమెత్తారు. మద్యం కేసులో జగన్‌ను అరెస్టు చేస్తారా లేదా అనేది చూడాలని, మద్యం కేసులో సిట్ విచారణ కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉందని ఆమె అన్నారు. ఎంతసేపూ డిస్టిలరీల చుట్టే విచారణ సాగుతోందని ఆమె అసహనం వ్యక్తం చేశారు. నెలకు రూ.50 నుంచి రూ.60 కోట్ల దాకా ముడుపులు అందాయని సిట్ అధికారులు చెబుతున్నారని, అయితే, లిక్కర్ స్కామ్ రూ.3500 కోట్లకే పరిమితం కాదని, డిస్టిలరీ నుంచి వినియోగదారుడికి మద్యం చేరే వరకూ ప్రతి విషయంపైనా దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.

# ఉత్సాహంగా ఖరీఫ్

**అవసరమైన సమయంలో సమృద్ధిగా వర్షాలు**

**మడుల్లో అందుబాటులోకి వస్తున్న వరి నారు**

**రిజర్వాయర్లలో సమృద్ధిగా నీరు**

**ఆయకట్టుకు విడుదల కోసం తేదీలు ఖరారుచేసిన అధికారులు**

**దమ్ము పనుల్లో రైతులు బిజీ**

ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు సానుకూల వాతావరణం ఏర్పడడంతో అన్నదాతలు ఆనందం చెందుతున్నారు. వరి నాట్లు వేసే సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఉపరితల ద్రోణి, బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావాలతో కొద్ది రోజుల నుంచి ఆశాజనకంగా వర్షాలు కురుస్తున్నాయి. ముందుగా ఆకుమడులు పోసిన పొలాల్లో వరి నారు అందుబాటులోకి రావడంతో నాట్లు వేసేందుకు దమ్ము పనులు చేస్తున్నారు. రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేసిన వెంటనే నాట్లు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు. ఈ ఏడాది మే నెలలో సాధారణానికి మించి వర్షాలు పడడంతో జలాశయాల్లోకి, చెరువుల్లోకిఇ బాగానే నీరు చేరింది. జూన్‌లో సాధారణ వర్షం పడడంతో రైతులు ఖరీఫ్ పంటల సాగుకు పొలాలను సిద్ధం చేసుకున్నారు. మెట్ట భూముల్లో అపరాలు, చిరుధాన్యాలు, నూనె గింజలపంటలు వేసుకున్నారు. పల్లం (మాగాణి) భూముల్లో వరినాట్లు వేసే సమయాలకు



అనుగుణంగా జూన్ నెలాఖరు నుంచి ఈ నెల రెండో వారం వరకు వరి నారుమడుల్లో విత్తనాలు చల్లారు. వరి నాట్లకు అనువైన పరిస్థితులు నెలకొనడంతో ముందుగా ఆకుమడులు వేసిన అన్నదాతలు దమ్ముల్లో నిమగ్నమయ్యారు. వాస్తవానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలోనే పడినప్పటికీ, ఆకుమడులు వేసిన తరువాత, వారం రోజుల క్రితం వరకు తీవ్రమైన ఎండలతో వర్షాభావ ఛాయలు కనిపించడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఇటువంటి తరుణంలో ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ఏర్పడి వర్షాలు పడుతుండడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షాలు ఆశాజనంగా కురుస్తుండడంతో జలాశయాల్లోకి సమృద్ధిగా నీరు చేరుతున్నది. పంట పొలాలు వర్షం నీటికళతో కళకళలాడుతున్నాయి. ఈ వారంలో పెద్దేరు, రైవాడ, కోనాం రిజర్వాయర్ల నుంచి కాలువలకు నీటిని విడుదల చేయనుండడంతో వరినాట్లు వేయడానికి దమ్ముపనులు మొదలుపెట్టారు. గత ఏడాది ఎల్‌నినో కాణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని వరినాట్లు ఆలస్యం అయ్యాయి. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం 53,121 హెక్టార్లలో వరినాట్లు వేశారు. ఈ ఏడాది మే నెల నుంచే వాతావరణం అనుకూలంగా వుండడంతో గత ఏడాది కన్నా ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వేసిన మొక్కజొన్న, రాగి, సజ్జ, వేరుశనగ, నువ్వు, తదితర పంటలు ఆశాజనంగా వున్నాయని రైతులు చెబుతున్నారు.

# 'తల్లికి వందనం'.. పై'వేటు'

**ఆర్టీఈతోనే తంటా** ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు కూడా రెండో విడత లో సొమ్ములు జమ అయ్యాయి. ఆర్టీఈ జాబితాలో అత్యధిక మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వం కేటాయించిన సీట్లకంటే జిల్లాలో ఎక్కువగానే ఆర్టీఈ జాబితాలో ఉన్నట్టు పిల్లల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. వారికి ఎలా న్యాయం చేయాలనే దానిపై విద్యాశాఖ అధికారులు, సచివాలయ ఉద్యో గుల్లో స్పష్టత కొరవడింది. ఆర్టీఈలో ఉన్న వారికి తల్లికి వంద నం పడితే రూ.8,500 పాఠశాల యాజమాన్యాలకు చెల్లించాలి. లేదంటే ప్రభుత్వమే పాఠశాలలకు రూ.8,500 మినహాయించి మిగిలిన సొమ్ము జమ చేస్తుంది. ప్రభుత్వం ఎటువంటి నిర్ణ యం తీసుకుంటుందనేది జిల్లా అధికారులకు స్పష్టత రాలేదు. ప్రస్తుతం ఆర్టీఈపై తల్లిదండ్రుల్లో చర్చ సాగుతోంది.

**రెండో విడత సొమ్ము జమ** తల్లికి వందనం పథకంలో తల్లుల ఖాతాలో రెండో విడత సొమ్ములు జమ అయ్యాయి. జిల్లాలో తొలి విడత 1,76,574 మందికి రూ.13వేలు వంతున తల్లుల ఖాతాలో సొమ్ము జమ కాగా 41,703 మంది గతంలో అనర్హుల జాబితాలో ఉన్నారు. విద్యుత్ బిల్లు, సొంత స్థలాలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు, తదితర కారణాలతో 41,703 మందికి అనర్హుల జాబితాలో ఉంచారు. జిల్లాలో 20,139 మంది అ భ్యంతరాలు నమోదు చేయడంతో 11,416 మంది విద్యార్థు లకు రెండో విడతలో సొమ్ములు జమ చేశారు. మరో 4,262 అభ్యంతరాలు పరిశీలనలో ఉండగా వాటి నుంచి అత్యధికం గా అర్హుల జాబితాలో చేరనున్నాయి. వారికి కూడా రూ.13 వేల వంతున ప్రభుత్వం జమ చేయనుంది. నాలుగు చక్రాల వాహనాలు, భూములు, ఆదాయపు పన్ను, ప్రభుత్వ ఉద్యో గుల జాబితాలోకి 1,558 మంది విద్యార్థులు చేరారు. వారికి తల్లికి వందనం సొమ్ములు జమయ్యే అవకాశం లేదు. విద్యుత్ బిల్లు అధికంగా ఉన్న కుటుంబాలకు సంబం ధించి మరో 2,036 మంది విద్యార్థులకు కూడా రెండో విడతలో తల్లికి వందనం వర్తించలేదు. మరో 290 మంది విద్యార్థులకు అర్హత ఉన్నా వారి డేటా వెబ్‌సైట్‌లో కానరావడం లేదు. అనర్హులుగా గతంలో ప్రకటించిన విద్యార్థుల నుంచి మళ్లీ అభ్యంతరాలను స్వీకరించి ఇలా రెండో విడతలో అత్యధిక మంది విద్యార్థులకు తల్లికి వందనం సొమ్ము జమ చేశారు.

## ఈకేఎం క్లాస్ సబ్‌మెరైన్ పునర్నిర్మాణం

రష్యా తయారీ ఈకేఎం క్లాస్ సబ్‌మెరైన్ పునర్నిర్మాణ (రీఫిట్) పనులను విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్ట్ లిమిటెడ్ (హెచ్ఎసఎల్) విజయవంతంగా పూర్తిచేసింది. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా అనుకున్న సమయంలోనే దీన్ని పూర్తిచేసినందుకు నేవీ వర్గాలు హెచ్ఎసఎల్‌ను అభినందించాయి. ఈ సందర్భంగా షిప్‌యార్డ్ సీఎండీ కమొడోర్ హేమంత్ ఖత్రి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల అనుభవం, ఉద్యోగులు, కార్మికుల నిబద్ధత వల్లే ఈ రీఫిట్ పనులు సకాలంలో పూర్తి చేయగలిగామని చెప్పారు. ఒక సంప్రదాయ సబ్‌మెరైన్‌ను భారత షిప్‌యార్డ్‌లో రీఫిట్ చేయడం ఇదే మొదటిసారని ప్రకటించారు. ఇదే ఉత్సాహంతో స్కార్పియన్ క్లాస్ సబ్‌మెరైన్ల రీఫిట్ పనుల కోసం కూడా పోటీ పడుతున్నామని చెప్పారు. వియత్నాం పీపుల్స్ నేవీతో సబ్‌మెరైన్ల రీఫిట్ కోసం చర్చలు జరుగుతున్నాయన్నారు.



## మూడున్నర కోట్ల ఉద్యోగాల సృష్టి లక్ష్యం

### ఈఎల్ఐ పథకంపై అవగాహన సదస్సులో అధికారుల వెల్లడి

మూడున్నర కోట్లకు పైగా ఉద్యోగాలను సృష్టించడమే ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం(ఈఎల్ఐ) లక్ష్యమని ఉద్యోగుల భవిష్య నిధి, ఆదాయపన్ను శాఖలసీనియర్ అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకం గురించి రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య (ఏపీ ఛాంబర్స్) గురువారం విజయవాడలో అవగాహన సదస్సు నిర్వహించింది. ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సెంట్రల్ పీఎఫ్ అదనపు కమిషనర్ పి.వీరభద్రస్వామి, రీజినల్ పీఎఫ్ కమిషనర్లు హెమోంగ్ వెంకటేష్, ప్రభుదత్త పృష్టీ, అబ్దుల్ ఖాదర్, ఆదాయపన్నుశాఖ (టీడీఎస్) అధికారి పి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమి పోర్టల్‌కు లాగిన్

రైతులు అవసరం వచ్చినప్పుడల్లా భూములకు సంబంధించిన 1బి, అడంగల్, ఎఫ్ఎంబీ తీసుకునేవారు. ఆధార్‌కు 1బి లింకు అయ్యిందా? గ్రామ ఎఫ్ఎంబీ, గ్రామ 1బి తదితర సమాచారం కూడా పొందేవారు. పోర్టల్‌లో భూముల వివరాలు అందుబాటులో ఉండటంతో వారికి కావాల్సిన సయమంలో డౌన్‌లోడ్ చేసుకునేవారు. బ్యాంకు రుణాలు పొందడానికి, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో వాటిని అందజేసేవారు. రెండు రోజుల నుంచి ఈ విధంగా కావడం లేదు. మీభూమి పోర్టల్‌కు లాగిన్ ఆప్షన్ పెట్టడంతో రైతులకు అవస్థలు మొదలయ్యాయి. ఫోన్ నెంబరు ఎంటర్ చేసిన తరువాత క్యాప్చ వస్తుంది. ఆపై ఫోన్ నెంబరుకు ఆరు డిజిటల్ నెంబరు గల ఓటీపీ రావాలి. చాలా సార్లు ప్రయత్నం చేసిన తరువాతే ఓటీపీ వస్తోంది. దీంతో ఓటీపీ నమోదు చేసినా పోర్టల్ తెరుచుకోవడం లేదు. తిరిగి రెండోసారి ఫోన్ నెంబరు ఎంటర్ చేస్తే మరో 20 నిమిషాల పాటు వెయిట్ చేయాలంటూ స్క్రీన్‌పై డిప్‌ప్లే అవుతోంది. 20 నిమిషాల తరువాత ప్రయత్నం చేస్తే ఫోన్ నెంబరుకు ప్రసుత్తం లిమిట్ అయిపోయిందని సమాచారం వస్తోంది. దీంతో రైతులు నెట్ సెంటర్ల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మీ భూమి పోర్టల్‌ను పాత పద్ధతిలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు!

దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యూయలరీ (ఐఐజీజే) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సీఈవో గణేశ్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4 వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్ సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ) కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1,170మంది యువకులు హాజరుకాగా, 453 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.



# అంగరంగ వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జన్మదినం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 24:** బండి ఆత్మకూరులో చౌడేశ్వరి దేవి అమ్మవారి పుట్టినరోజు కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా అమ్మవారి పుట్టినరోజును నిర్వహించేందుకు ముందుగానే కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. గుడి పూజారి చౌడయ్య సర్వం తానే ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని అమ్మవారి పుట్టినరోజు కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు కృషి చేశారు. గ్రామంలో అన్ని వర్గాల వారిని సమైక్యపరిచి కార్యక్రమం ముందుకు సాగేందుకు తోడ్పడ్డారు. గురువారం ఉదయం పదిగంటల నుండి గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవం జరిగింది. ప్రత్యేకంగా కోలాట బృందాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి ఉత్సవం పురవీధుల గుండా అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామస్తులు అత్యంత ఉత్సాహంతో కోలాట ఉత్సవాలను ఊరేగింపును తిలకించి సంబరాల్లో మునిగిపోయారు. వెలుగోడు మండలం నుండి ప్రత్యేకంగా అమ్మవారి ఉత్సవాలకు వచ్చిన కోలాట బృందం వారి నాట్య విన్యాసం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. దాదాపు నాలుగు గంటల పాటు గ్రామపురివీధిల్లో జరిగిన ఈ సంబరాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కులమత బేధాలు రాజకీయ విభేదాలను పక్కనపెట్టి చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన సంబరాల్లో మునిగి తేలారు. అనంతరం గ్రామంలోని ప్రజలందరికీ భోజన సౌకర్యాలు కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన సంబరాలు జరగడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు శుక్రవారం అమ్మవారి జన్మదినోత్సవానికి వరుణదేవుడు సైతం కరుణించి వర్షం కురువకుండా చూసుకోవడం ఆ అమ్మవారి కటాక్షమేనని పలువురు భక్తాగ్రేసరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమం విజయవంతం ఎందుకు నందిబత్తిని మధు, ముంతల ఆంజనేయులు సాయిబారపు నాగేశ్వరరావు, తోపాటు చౌడేశ్వరి అమ్మవారి గ్రామ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు పాలుపంచుకున్నారు



# ఘనంగా అయ్యంకి 135వ జయంతి




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 24:** బండి ఆత్మకూరు గ్రంథాలయం కార్యాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయంతి సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎం రవిరాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన సేవలు గురించి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారుడు గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పీ గ్రంథాల పితామహుడుగా పేరుగాంచాడని అన్నారు. 1934- 48 మధ్య అనేక గ్రంథాలను ఏర్పాటు చేశాడని అన్నారు. 1972లో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారని, గ్రంథాలయ మహా సరస్వతి, రమారమణ, గ్రంథాలయ విశారద, వంటి బిరుదులు అందుకున్నారని అన్నారు. 1979 నుండి ప్రతి సంవత్సరం ఈయన పేరు మీద ఉత్తమ గ్రంథాలయ కార్యకర్తలను సత్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల అర్హతలను పునః పరిశీలించాలి



### మార్గదర్శకులను త్వరితగతిన అన్వేషించాలి
### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ (పీ4) పథకం కింద బంగారు కుటుంబాల అర్హతలను పునః పరిశీలించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మార్గదర్శకులను కూడా త్వరితగతిన అన్వేషించాలని కమిషనర్ సూచించారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో పీ4 పథకం కింద 10,600 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఈ నెలాఖరులోగా వారి అర్హతలను మరోమారు పక్కాగా పరిశీలించాలని సూచించారు. 629 మంది మార్గదర్శకులను ఇప్పటికే ఎంపిక చేశామని, వారికి 3,709 మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనుసంధానం చేశామన్నారు. మిగిలిన బంగారు కుటుంబాలను ఆగస్టు 15 లోపు దత్తత తీసుకునేలా మార్గదర్శకులను అన్వేషించాలని తెలిపారు. సచివాలయంలో ఉన్న ప్రతి కార్యదర్శి ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అదేవిధంగా ఆస్తి పన్ను,



కొళాయి, ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లపై దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, సూపరింటెండెంట్ మంజూర్ బాబు, స్పెషల్ ఆఫీసర్ సుహైల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలోని ధర్మస్థలలో జరిగిన సీరియల్ అత్యాచారాలు మరియు హత్యలపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి .

### విమెన్ ఇండియా మూవ్మెంట్ (డబ్ల్యూ ఐ ఎం).




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** కర్ణాటకలోని ధర్మస్థల ప్రాంతంలో వరుసగా మహిళలపై జరిగిన అత్యాచారాలు మరియు హత్యల ఘటనలు దేశవ్యాప్తంగా మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దారుణమైన ఘటనలను ఖండిస్తూ, ఉమెన్ ఇండియా మూవ్మెంట్ (డబ్ల్యూ ఐ ఎం), నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు నంద్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డబ్ల్యూ ఐ ఎం నాయకురాలు నయీమునిస్సా మాట్లాడుతూ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థలి లో మహిళలపై జరిగిన సీరియల్ అత్యాచారాలు, హత్యలకు సంబంధించి అక్కడ పనిచేసిన పారిశుద్ధ్య కార్మికుడు ముందుకు వచ్చి ఇచ్చిన స్టేట్మెంట్ పై వెంటనే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 1995 నుండి ఈ అత్యాచారాలు హత్యలు జరిగాయని తెలిసి దేశం మొత్తం దిగ్భ్రాంతుకు గురవుతుందని, పోలీస్ వ్యవస్థ లోపాలపై సమగ్ర విచారణ చేయాలని, ఈ ఉదంతం బయటకు రాకుండా తొక్కిపెట్టిన వారిని శిక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై జరిగే అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఐ ఎం నాయకురాలు ఫహీం ముంతాజ్ మహిళా కార్యకర్తలు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్నూలు వైద్య కళాశాల సెమినార్ హాల్ లో అన్ని విభాగాల హెచ్వోడీస్ తో సమీక్ష సమావేశం





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూకర్నూలు వైద్య కళాశాల సెమినార్ హాల్ లో వివిధ విభాగాల %నూణం% తో ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ:-** డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించి పెంచిన నెల వారి కేసులను వారికి ఇచ్చిన టార్గెట్ లను అధిగమించి వాటికి అనుగుణంగా సేవలను ఇంప్రూవ్ చేసినందుకు వైద్యులను అభినందించినట్లు తెలిపారు.

**ఈ హాస్పిటల్** ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ చేయడానికి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. ఒపి మరియు ఐ పి, డిశ్చార్జ్ ఫార్మసీ అన్ని డేటా ఎంట్రీ ప్రాసెస్ ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు.

**పలు విషయాలపై సమీక్ష** ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది పేషంట్స్ కు అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హెచ్ఓడీలకు ఆదేశించారు. పేషెంట్ కు సంబంధించిన ఈ హాస్పిటల్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ను పటిష్టంగా అమలు చెయ్యాలి అని అన్నారు. క్యాజువలిటీ కి వచ్చే కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించలని సంబంధించిన హెచ్చోడిలకు ఆదేశించారు. క్యాజువల్టికి వచ్చే పేషెంట్లు ఇమ్మీడియట్ గా అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకోని వారికి ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఆసుపత్రి సడన్ సర్ప్రైజ్ విజిట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఒపి విభాగాలలో సమయపాలన పాటించాలని లేని యెడల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఓపి మరియు ఐపి విభాగాలకు సర్ప్రైజ్ విజిట్ చేస్తానని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు ఆసుపత్రిలో సెక్యూరిటీ సేవలను మరింత పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. కేఎంసి ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ:- వైద్యులు సమయపాలనలో ఉండి వారి యొక్క ఎఫ్ ఆర్ ఎస్ (%ఖీ=వా%) మరియు ఇన్ మరియు అవుట్ అటెండెన్స్ కంపల్సరిగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ లేని ఎడల వారిను ఆబ్సెంట్ కిందకి వస్తారు అన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్, డా. హరిచరణ్, డా.విజయఆనంద్ బాబు, %×/జ జూ=మీ%, డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి, మలేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు చేసిన సేవలే గుర్తుంటాయి.

### ఎంపీడీవో మహబూబ్ దౌలా.



**మహానంది, పల్లె వెలుగు** ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన మంచి పనులు, అందించిన సేవలు కలకాలం గుర్తుంటాయని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో బదిలీ అయిన ఉద్యోగులు ఏఎన్ఎం భార్గవి, సర్వే అసిస్టెంట్ హుస్సేనయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ రఫీ, విహెచ్ఓ రాజేశ్వరి, మహిళా పోలీస్ ఉష లను సన్మానం, వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు మంచి సేవలు అందించినట్లు తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. బదిలీయైన వెళ్ళినచోట కూడా విధితోపాటు ఉద్యోగ ధర్మాన్ని అనుసరిస్తూ ఉత్తమ సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగేంద్రుడు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు మధు, పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి.

### చదువే ఆయుధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.
### విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ....
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూలై 24 :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం గోవిందరావు పేట మండలం పసర గ్రామంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించి ఈరోజు హాజరైన టీచర్ల వివరాలను రిజిస్టర్, అలాగే మధ్యాహ్న భోజనం కి సంబందించిన రిజిస్టర్ లని పరిశీలించారు. అనంతరం క్లాస్ రూం లకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాల పైన మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, మధ్యాహ్న భోజనం బాగుంటుంద.. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని.. అలాగే ఫుడ్ కమిటీ లో ఉన్న విద్యార్థులతో ప్రత్యేకంగా... భోజనం నాణ్యత గురించి ఆరా తీశారు. 9వ, 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించి వంద శాతం అందరూ హైఎస్ట్ మార్క్ లు వచ్చేలా కృషి చేయాలన్నరు. ఏ ఏ విద్యార్థులు ఏ సబ్జెక్ట్ ల్లో వీక్ గా ఉన్నారో ఒక్కో విద్యార్థి ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్ లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులు పాఠశాలకి వచ్చేలా మానటరింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో ప్రముఖుల పూజలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. గురువారం జార?ండ్ ఆర్ డబ్ల్యు ఎస్ నేషనల్ అథారిటీ వాష్ ఎక్సుర్ట్ చీఫ్ ఇంజనీర్ షిరంజిబ్ సాకియా, ఆత్మకూరు, నందికొట్కూరు ఆర్ డబ్ల్యు ఎస్ డి .ఈ లు ఉమాకాంతరెడ్డి, శ్రీనివాసరెడ్డిలు శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర రెడ్డి, ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య సత్కరించగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక విజ్ఞానం పై అవగాహన సదస్సు







**నంద్యాల ప్రతినిధి. జూలై 24 . పల్లె వెలుగు :** రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బీకాం చివరి సంవత్సరం విద్యార్థుల కోసం "యువ పౌరులకు ఆర్థిక విజ్ఞానం" అనే ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా యమరాజ్ శేఖర్ రెడ్డి హాజరై, విలువైన సమాచారాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. సెషన్‌ను మోటివేషనల్ పరిచయంతో ప్రారంభించి, విద్యార్థులతో ఆకర్షణగా మాట్లాడుతూ వారికి స్టాక్ మార్కెట్ ఇన్ గురించి ఎంతో స్పష్టంగా వివరించారు. ఆయన పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ యొక్క ప్రాథమిక అంశాలను స్పష్టంగా వివరించారు. మ్యూచువల్ ఫండ్లు అనే పరిధిలోకి విద్యార్థులను పరిచయం చేస్తూ, అవి యువతకు భవిష్యత్‌లో ఎలా ఉపయోగపడతాయో, ఏ విధంగా వాటిని వినియోగించుకోవాలో, ఎలా అభివృద్ధి చెందుతూ జీవిస్తూ దేశ భవిష్యత్తు ను ముందుకు తీసుకెళ్లాలో వివరించారు, స్టాక్ మార్కెటింగ్ వలన ఉన్న ఉపయోగాలు మరియు వాటిలో ఎలా అభివృద్ధి చెందాలి అనే విషయాలపై విద్యార్థులలో అవగాహన కలిగించారు. విద్యార్థులు చిన్న వయసులోనే పెట్టుబడి అలవాటును ప్రారంభించాలన్న సూత్రాన్ని నొక్కి చెబుతూ, షేర్లు మరియు మ్యూచువల్ ఫండ్లలో ఎలా తెలివిగా పెట్టుబడి పెట్టాలో, యువత ఎటువంటి పెట్టుబడి ఆలోచనలతో వెళ్తే వారు మరియు దేశం అభివృద్ధి చెందుతుందో ఎంతో వివరంగా మార్గనిర్దేశనం చేశారు. స్టాక్ మార్కెటింగ్ వలన ఉన్న లాభాలు మరియు నష్టాలను అందులో ఎలా పెట్టుబడి పెట్టాలి, ఎలా వాటిని వినియోగించాలని ఇటువంటి విషయాలన్నీ విద్యార్థులకు ఎంతో చక్కగా వారిలో ఒక అవగాహన కలిగేలాగా ఈ మూడు రోజులపాటు వారికి ఒక మంచి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఆర్థిక అవగాహనను పెంచేందుకు ,వారిలో ఆలోచనలు మెరుగుపడే విధంగా , కీలకమైన మైలు రాయిగా నిలిచింది. అలాగే యమరాజ్ శేఖర్ రెడ్డి విద్యార్థులకు ఎంతోచక్కగా ఆర్థిక విజ్ఞానం పై అవగాహన కల్పించారు, వారి వలన విద్యార్థులు స్టాక్ మార్కెటింగ్ గురించి మరియు వివిధ అంశాల గురించి కొత్త విషయాలను తెలుసుకున్నారు ఇది వారి భవిష్యత్తు అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఈ అవగాహన సదస్సు కార్యక్రమం ఈ మూడు రోజులపాటు నిర్వహించినందుకు యమరాజశేఖర్ రెడ్డి కి విద్యార్థులు మరియు కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి మరియు డైరెక్టర్ హేమంత్ రెడ్డి గారు, కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపి వారికి హృదయపూర్వకంగా సన్మానించారు.

# ఉద్యోగులకు బదిలీలు సహజమే.



**మహానంది, పల్లె వెలుగు** ఉద్యోగులకు బదిలీలు సహజమేనని,వారు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని జిల్లా ఎఫ్ పిడి నోడల్ అధికారి డాక్టర్ జగదీష్ చంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయినా దుర్గాదేవి, లక్ష్మి, అమల, సుధారాణి, కనకరత్నమ్మ ,మేరీ స్వర్ణలత లను వైద్యాధికారులు డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ దినేష్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఉద్యోగి తను పనిచేసే చోట ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ, ఎంతో ప్రతిష్ట కలిగిన ఉన్నత కీర్తి శిఖరాలను చేసుకోవాలన్నారు. అంకిత భావం, క్రమశిక్షణ, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తూ మరింత ఉన్నతంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ నంద్యాల తాలూకా సంఘం అధ్యక్షులు బిసి హుస్సేన్ రెడ్డి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న హుండీ ఆదాయం రూ.4 కోట్ల 17 లక్షల 61 వేల 215 రూపాయల నగదు



**పల్లె వెలుగు శ్రీశైలం....** నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో నీ ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి,అమ్మ వార్ల ఉభయ ఆలయాలు,పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా ఇందులో ఆలయాల హుండీ ద్వారా 4 కోట్ల 17 లక్షల 61 వేల 215 రూపాయల నగదు శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రాబడిగా లభించిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 27 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్టు ఆలయ ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. ఈహుండి లెక్కింపులో నగదుతో పాటు బంగారం 225 గ్రాముల 600 మిల్లి గ్రాములు తో పాటు వెండి 11 కేజీల 550గ్రాములు లభించింది ఈ హుండీ లెక్కింపులో వివిధ విదేశీ కరెన్సీ ఈ లెక్కింపులో లభించాయని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య దేవస్థానం ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు....



# గుండె ను రక్షించే పొరే శిక్షించేది అయితేలి

## డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మానవ శరీరంలో ఎంతో క్లిష్టమైన ఆర్గాన్ గుండె.. ఇది కండరాలతో నిర్మింపబడి మనము పుట్టక ముందే తల్లి గర్భంలోనుండే చనిపోయే ఆఖరి వరకు కొట్టుకుంటూనే ఉంటుంది.. దీని చుట్టూ దానికో గదిలాగా పెరికార్డియమ్ అనే ఒక పొర రక్షిస్తూ ఉంటుంది.. దీని లోపల 50 ఎంఎల్ పెరికార్డియల్ ద్రవం అనేది గుండె స్మూత్ గా కదలడానికి వీలుగా ఉంటుంది.. మనకు మామూలుగా వచ్చే చాలా ఇన్ఫెక్షన్స్ లో బ్యాక్టీరియాలు వైరల్ వి చాలా ముఖ్యమైనవి అంతేకాకుండా టీబి కూడా ముఖ్యమైనది.. చాలా మటుకు మనకు వచ్చే ఇన్ఫ్లు ఎంజా లాంటి వైరల్ జబ్బులు దగ్గు జలుబు మరియు టైఫాయిడ్ లాంటి చాలా ఇన్ఫెక్షన్స్ లో ఈ పేరికార్డియమ్ అనేది ఇన్ఫెక్ట్ అవుతుంది.. పెరికార్డైటిస్ మయో కార్డైటిస్ అనేటివి చాలా కామన్ గా వస్తాయి.. ఒకప్పుడు ఈ టీబి వల్ల పెరికార్డైటిస్ వస్తే ఇది కన్స్ట్రక్టివ్ పెరికార్డేటిస్ గా మారేది.. అంటే ఈ పెరికార్డియమ్ అనే పొరా లోపల చీము పేరుకుపోయి అదంతా గడ్డ కట్టకపోయి గట్టి పొరగా మారి గుండెను గట్టిగా పట్టేస్తుంది.. ఇక గుండెలోకి రక్తం పోవడం చాలా కష్టం అవుతుంది.. గుండెలోకి సిరల ద్వారా రక్తం పోవడం కష్టం కావడం వల్ల సిరలన్నీ ఉబ్బిపోతాయి.. అంతేకాకుండా నీరు కడుపులో చేరుతుంది కాళ్ల వాపులు వస్తాయి.. కానీ ఇంత గుండె జబ్బు ముదిరినా కానీ పేషెంట్ కు ఆయాసం ఉండదు.. రక్తం శరీరంలోని కి గుండె నుంచి రావడం తగ్గడం వలన కొంచెం నీరసం ఉంటుంది అంతే...మామూలుగా ప్రాథమిక వైద్యుల దగ్గరికి కాళ్లవాపులు కడుపు వాపు వస్తే దీనిని నెఫ్రాటిక్స్ సింద్రోం అనే కిడ్నీ జబ్బు గాను లేదా సిర్రోసిస్ లివర్ జబ్బు అనుకుని పరీక్షలు చేస్తారు.. అని ఈ కన్స్ట్రక్టివ్ పెరికాడైటిస్ అనేది కూడా ఒకటి ఉంది అని దీనికి ఎకో పరీక్ష %జుజనూజూ=ణ×కూ+=కూవీ% చేయించడం వలన దీనిని ఈజీగా కనుక్కోవచ్చు.. ఇప్పుడు టీబి వలన ఈ జబ్బు రావడం తగ్గింది.. కానీ మామూలు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా ఈ జబ్బు ఇప్పుడు వస్తుంది.. ఒకప్పుడు కంటే ఇటువంటి కేసులు ఇప్పుడు రావడం బాగా తగ్గిపోయాయి.. ఈ ఐదు సంవత్సరాలలో నేను ఇవి మొదటిసారిగా ఈ కేసు చూసాను.. నేను కింగ్ జార్జ్ ఆసుపత్రి వైజాగ్ లో ఉన్నప్పుడు ఇంతకుముందు కర్నూలులో కూడా ఇటువంటి కేసులు 30 వరకు ఆపరేషన్ చేయడం జరిగింది.. పూజిత అనే 16 సంవత్సరముల అమ్మాయి సంగటివారిపల్లె సత్యసాయి జిల్లా అనంతపురం నుంచి ఈ జబ్బుతో ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలుకు 4/7/25న రావడం ఆమెకు 14/7/25న ఆపరేషన్ చేయడం జరిగింది.. ఈమెకు నాలుగు సంవత్సరముల నుంచి కడుపు వాపు కాళ్ల వాపు ఉండడం జరిగింది.. ఈ ఆపరేషన్ కొంత క్లిష్టమైనది.. నారింజ పండుకు తొక్క ఎలా తీస్తామో అలా హార్ట్ పైన ఉండే పొరను నిదానంగా వలచాలి.. ఇది బీటింగ్ హార్ట్ లోనే చేస్తాము.. హార్ట్ ను ఆపము.. అలా చేసేటప్పుడు ఒక్కోసారి చిన్న హోల్స్ హార్టుకు పడుతూ ఉంటాయి అప్పుడు జాగ్రత్తగా దానిని కుట్టేయాలి.. ఇది క్లిష్టమైన గాని అనుభవగ్నులైన వైద్యులు చేతిలో ఈజీగా అయిపోయే ఆపరేషన్.. ఈ అమ్మాయికి కూడా ఈ ఆపరేషన్ సక్సెస్ఫుల్గా జరిగిపోయింది.. ఈమె శరీరంలో చేరుకున్న నీరు, కడుపులోనూ కాళ్లలోనూ ఉన్న నీరు అంతా నిదానంగా మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతాయి.. ఓ రెండు నెలలకు ఈమె మనం గుర్తుపట్టలేనంతగా మారిపోతుంది.. ఈ వారంలోనే ఆ అమ్మాయి ముఖంలో చాలా మార్పు వచ్చింది ఆ అమ్మాయి ఆనందానికి అవధులే లేవు.. శరీరం తేలికగా ఉందని గాలిలో తేలిపోతున్నట్లు ఉందని అమ్మాయి ఆనందంగా చెబుతోంది.. ఇకపై ఎవరికైనా కాళ్లవాపులు కడుపులో నీరు చేరుకుంటే వాళ్లకు కిడ్నీ మరియు లివరు జబ్బులలో నార్మల్ అని తెలిస్తే ఇటువంటి గుండె జబ్బు కూడా ఉంది అని ప్రాథమిక వైద్యులు తెలుసుకోవాలి.. సకాలంలో గుండె జబ్బుల డాక్టర్ల దగ్గరికి పంపిస్తే దీనికి ఆపరేషన్ ఈజీగా చేసి ఇంటికి పంపించవచ్చు.. డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు



# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు

## ఎంఈఓలకు వత్తాసు పలుకుతున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్

**ప్రొద్దుటూరు జూలై 24 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారిణి ఎంఈఓ సావిత్రి, కడప మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగిరెడ్డిలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని స్వయాన కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని, ఈ వ్యవహారంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్ కడప మరియు ప్రొద్దుటూరు ఎంఈఓలకే వత్తాసు పలుకుతున్నారని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. గురువారం కడప నగరంలో పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రి, కడప ఎంఈఓ గంగిరెడ్డిలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారిపోయారని అందుకే ప్రొద్దుటూరు పట్టణం,కడప నగరంలో ప్లే స్కూల్స్ అనుమతి లేకపోయినప్పటికీ అనధికారికంగా అనుమతులు మంజూరు చేస్తూ ప్రతి నెల మామూలు తీసుకుంటున్నారని, కొత్తగా కార్పొరేట్,ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలల అనుమతి విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని హైస్కూల్ కు ప్రమోట్ చేస్తామని చెప్పి ఆర్జెడి శ్యాముల్ పేరుతో వసూలు చేశారన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా యాజమాన్యాల దగ్గర లక్షలాది రూపాయలు తీసుకొని వాళ్లకు మంజూరు చేశారన్నారు, మరో వైపు ఫీజుల దోపిడీకి గురి చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఏ ఒక్క పాఠశాల కూడా ఆకస్మిక తనిఖీ చేసిన దాఖలు లేవన్నారు. ఏదైనా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల విషయంలో ఎంఈఓలకు ఫిర్యాదు చేస్తే వారికి అన్ని సౌకర్యాలు ఉన్నట్ల తెలుపుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం వాళ్లు కృషి చేయడం లేదని అందుకు నిదర్శనమే, గత నెలలో ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ లో లక్షలాది రూపాయలు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా

ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించాల్సిన స్థానాల కంటే అధికంగా కేటాయించడం వల్ల జనరల్ కేటగిరి లో ఉన్న ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేశారని స్వయాన ఉపాధ్యాయులు ఫిర్యాదు చేసిన ఆర్జెడి మొండి వైఖరి



ప్రదర్శించారన్నారు. ఇలాంటి ఆర్జెడి శామ్యూల్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకులు కార్తీక్, మహేష్ పాల్గొన్నారు.

# సిపిఐ పోస్టర్లు విడుదల డోన్ జరగబోయే మహాసభకు తరలిరండి



**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి:-**అవుకులో సిపిఐ పోస్టర్ల విడుదల ఈనెల నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నిర్వహించి సిపిఐ రెండవ జాతీయ మహాసభల కరపత్రము అవుకు మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా అవుకు సీపీఐ కార్యదర్శి నాగాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీ కార్మిక వ్యవసాయ కర్షక పేదలను ఇచ్చిన హామీలను నెరవేర్చక నిరుద్యోగులకు యువతకు నిరాశ చూపిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయలేక సాకులు చెబుతూ తప్పించుకుంటుందని అన్నారు సిపిఐ ఎర్ర జెండా కార్మికులకు కూలీల నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు దూసుకు వెళుతున్నది ఈ సిపిఐ ఎర్రజెండా ఇప్పటికీ వంద సంవత్సరములను పూర్తి చేసుకుని నిరువిరామంగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నది నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఈనెల 30 31వ తేదీలలో జరిగే రెండవ జాతీయ మహాసభలకు కార్మికులు మేధావులు ఉద్యోగులు వ్యాపారస్తులు ఈ మహాసభలకు తమ యొక్క హార్దిక ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభలను జయప్రదం చేయవలసినదిగా అవుకు సీపీఐ కార్యదర్శి నాగాంజనేయులు పిలుపునిచ్చారు అనంతరం జిల్లా మహాసభలను కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సుధీరు కిషోర్ సురేష్ సుబ్రహ్మణ్యం చిన్నమ్మ అలాగే సిపిఐ నాయకులు కాసుల రమణ అందే రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్.ఎఫ్.ఐ ఆదోని నూతన పట్టణ కమిటీ ఎన్నిక

**ఆదోని పల్లె వెలుగు జూలై 24** విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు ఎస్ఎఫ్ఐ పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ నూతన పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పని చేస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఆదోని పట్టణ నూతన కమిటీ 15మందితో ఆదోని పట్టణ నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన పట్టణ కమిటీ అధ్యక్షుడిగా చరణ్ తేజ పట్టణ కార్యదర్శి శశిధర్,పట్టణ ఉపాధ్యక్షులుగా సంజయ్, శివ, పట్టణ సహాయ కార్యదర్శులుగా హేమంత్, ఉదయ్ కమిటీ సభ్యులుగా, 10మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



# నేర నియంత్రనే లక్ష్యంగా అంకితభావంతో విధులు నిరహించండి.





**అకతాయి యువత ఆగడాలపై డ్రోన్ కేమరాలతో నిఘా ఉంచండి.**

**ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని మెరుగైన సేవలు అందించాలని దిశ నిర్దేశం.**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆద్వర్యంలో నేడు జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ లలో శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లతో (పోలీస్ సిబ్బంది) జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించి ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని మీకు అప్పగించిన విధులలో నైపుణ్యాన్ని ఏ విధంగా పెంచుకోవాలో వీడియోలు ఫోటోల రూపంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగలు, ఊరేగింపులు,ధర్నాలు,ఈవ్ టీజింగ్ నియంత్రణ, ట్రాఫిక్ మరియు నేర నియంత్రణ,ప్రకృతి విపత్తులలో,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా కొరకు ఇలా సందర్భం ఏదైనా నేర నియంత్రణే లక్ష్యంగా డ్రోన్ కెమెరాలతో నిఘా ఉండాలన్నారు. డ్రోన్ ఫ్లై చేసే ప్రతి ఒక్కరూ కమ్యూనికేషన్ కొరకు మ్యాన్ ప్యాక్ తమ వద్ద ఉంచుకొని అక్కడి పరిస్థితుల గురించి అధికారులకు కమ్యూనికేషన్ చేసేలా విధులు నిర్వహించాలన్నారు. క్రైమ్ సీన్లలో ముద్దాయిలు తప్పించుకునేందుకు వీలు లేకుండా దర్యాప్తు అధికారులకు సహాయపడేలా వీడియోలు ఫోటోలు చిత్రీకరించాలన్నారు. గ్రామ/పట్టణ శివారు ప్రాంతాలలో మరియు క్రైమ్ పోర్న్ ఏరియాలలో యువత బహిరంగ మద్యం, గంజాయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నియంత్రించేందుకు ఎస్ హెచ్ ఓ తో కలిసి విధులు నిర్వహించాలని సూచించారు. నేర నియంత్రణ, అక్రమ రవాణాను నివారించేందుకు ప్రతిరోజు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధులలో వివిధ సమయాలలో నిర్వహించే విజిబుల్ పోలీసింగ్ లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. స్కూల్/కళాశాలలు ప్రారంభ సమయాలలో మరియు సాయంకాల వేళలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ ను అరికట్టేలా గస్తీ నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ సిబ్బంది తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా వృత్తి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని అప్పుడే మీకంటూ ఒక గుర్తింపు ఉంటుందన్నారు.

ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని మీరు నిర్వహించే విధులలో నైపుణ్యాన్ని ఏ విధంగా పెంచుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీడియోల రూపంలో జిల్లాలోని డ్రోన్ ఆపరేటర్లకు (పోలీస్ సిబ్బందికి) జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ దిశ నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం వివిధ కేసులలో ముద్దాయిలను కనుగొనేందుకు, వి.ఐ.పి బందోబస్తులలో, బహిరంగ మద్యపానం నియంత్రించుటలో, పేకాట స్థావరాలను కనుగొని జూదరులను పట్టుకునేలా నైపుణ్యం ప్రదర్శించిన డ్రోన్ ఆపరేటర్లకు (పోలీస్ సిబ్బందికి) గుడ్ సర్వీస్ ఎంట్రీ తో పాటు ప్రశంసా పత్రాలను అందించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# శక్తి టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు శక్తి టీం నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు సూచనలతో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ పీజీ కళాశాల యందు శక్తి టీం బృందాల ఆధ్వర్యంలో విద్యార్థులులకు సెల్ఫ్ డిఫెన్స్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శక్తి టీం నోడల్ ఆఫీసర్ మరియు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ ఏదైనా ఆపాయం జరిగినప్పుడు మహిళలు ఈ సమాజంలో తమకు తాము రక్షణ కల్పించుకోవడంతోపాటు విద్యలో మంచి తర్ఫీదులు నేర్చుకొని రేపటి సమాజానికి ఉపయోగపడాలని, మొబైల్ ఒక వ్యసనం లాంటిది దానిని ఎక్కువగా ఉపయోగించడం వలన కలిగి నష్టాల గురించి వివరిస్తూ దానికి ఎంత దూరంగా ఉంటే అంత సురక్షితంగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి , మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం , ఏ ఎస్ ఐ జయలక్ష్మి, సెల్ఫ్ డిఫెన్స్ నందు అవగాహన కల్పించిన మహిళా కానిస్టేబుల్ సబీనా, కానిస్టేబుల్ ఇంతియాజ్ లు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మత్తు పనులు





**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సంతోష్ నగర్ వద్ద జాతీయ రహదారిపై ప్రధాన తాగునీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. గురువారం ఆయన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రజలకు తాగునీటి సరఫరాకు తిరిగి ప్రారంభించేందుకు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఒక పైపునకు మరమ్మత్తులు పూర్తి అయ్యాయని, మరో పైపునకు మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు గిరిరాజ్, మనోహర్ రెడ్డి, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన ఖడక్‌పుర, వడ్డేగిరి ప్రాంతాల్లో పర్యటించారు. మురుగునీరు సక్రమంగా ప్రవహించేందుకు డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు తొలగించి అవసరమైన నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా సుంకేసుల రహదారిని రూ.90 లక్షల ఎన్‌క్యాప్ నిధులతో చేపట్టిన విస్తరణ పనులను పరిశీలించారు. గాంధీ టవర్స్ వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు జిలానీ, ముర్తుజ వలి, ట్రైనీ ఏఈ మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టాలి.

## రాయలసీమ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కృష్ణవేణి వినత పత్రం ఇచ్చిన డి ఎస్ ఎఫ్ నాయకులు.



ఆదోని పల్లె వెలుగు జూలై 24 ఆదోని పట్టణంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని భారీ వాహనాలను పట్టణంలో రాకుండా మళ్లించాలని డిఎస్ఎఫ్ అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ అన్నారు. పెద్దపెద్ద వాహనాలను పట్టణంలో కి అనుమతించరాదని మాట్లాడడం జరిగింది. విద్యార్థులు పాఠశాలకు కళాశాలకు వెళ్ళే సమయాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలను బైపాస్ రోడ్డు మార్గంలో మళ్లించాలని కోరడం జరిగింది. దానికి మేడం స్పందించి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను బైపాస్ నుండి వెళ్లే విధంగా చూస్తామని చెప్పడం జరిగింది.అదేవిధంగా ఆదోనిలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో కొన్ని పాఠశాలలో ఫిట్నెస్ లేని బస్సుల పై విచారణ జరిపి సీజ్ చేయాలని, అని చెప్పడం జరిగింది.ఆదోని పట్టణంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా ఆదోని పట్టణం లోకి పెద్ద పెద్ద వాహనాలు రావడం వల్ల చాలా హెవీగా ట్రాఫిక్ అనేది విపరీతంగా పెరిగిపోయింది. గతంలో చూసుకుంటే పెద్ద పెద్ద వాహనాలు రావడం వల్ల ట్రాఫిక్ ఉండటం వల్ల గతంలో ఒక విద్యార్థి కూడా చనిపోవడం జరిగింది. ట్రాఫిక్ సమస్యను గుర్తుంచుకొని పెద్దపెద్ద వాహనాలను బైపాస్ రోడ్డు ద్వారా వాహనాలను మళ్ళించే విధంగా చూడాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు చిన్న డానిల్ మాట్లాడం జరిగింది.

# అమ్మవారి సేవలో తరించిన భక్తులు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 24 : చౌడేశ్వరి దేవి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా బండి ఆత్మకూరు గ్రామ ప్రజలు అమ్మవారి సేవలో తరించిపోయారు. గురువారం ఉదయం 10 గంటలనుండి చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవం కొత్త కొట్టాల నుండి ప్రారంభమయ్యింది. కోలాటాలు, మేళ తాళాలు, డీజే సౌండ్ల మధ్య అమ్మవారి ఉత్సవం సాగింది. ఉత్సవ కార్యక్రమంలో బండి ఆత్మకూరు నుండి కాక, చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం మహిళలు చౌడేశ్వరి దేవి ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో నారికేళాలను సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అమ్మవారి ఉత్సవ కార్యక్రమంలో పుర ప్రముఖులు పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజ్యం రెడ్డి సుజాతమ్మ తో పాటు ఆలయ కమిటీ, గ్రామ రైతు కమిటీలు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. ముంతల ఆంజనేయులు, నందిబత్తిని మధు, డిష్ చౌదయ్య, కిట్టు తదితరులు పాల్గొని సేవలందించారు. అనంతరం దాతల సహకారంతో గ్రామ ప్రజలకు భక్తులకు భోజన సౌకర్యాలను కల్పించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి చౌడేశ్వరి దేవి అమ్మవారి పుట్టినరోజు ఘనంగా జరగడంతో ప్రజలు సంబరపడిపోతున్నారు

# శ్రీశైలం డ్యామ్ కు కొనసాగుతున్న వరద ఉధృతి ప్రాజెక్టు 2 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేత



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.. నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ఈ సీజన్లో ఇది రెండవసారి శ్రీశైలం ప్రాజెక్టు 2 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేశారు డ్యామ్ గేట్ల పై నుంచి కృష్ణమ్మ నాగార్జునసాగర్ వైపు పరుగులు పెడుతుంది డ్యామ్ 2 రేడియల్ క్రస్ట్ గేటు ద్వారా 54 వేల 406 క్యూసెక్కుల వరదనీరు దిగువ నాగార్జునసాగర్ కు డ్యామ్ అధికారులు విడుదల చేస్తున్నారు అయితే ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 57 వేల 995 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 43 వేల 790 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉధృతి కొనసాగుతుండటంతో జలాశయం 2 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 1 లక్ష 01 వేల 785 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 1 లక్ష 21 వేల 054 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.10 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205.2258 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది....

# చౌడేశ్వరి మాతకు సారే చీర సమర్పణ



దొర్నిపాడు జూలై 24 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని కిష్టిపాడు గ్రామంలో గురువారం ఆషాడ మాసం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో వెలసినచౌడేశ్వరి మాతకు ఉదయం నుండి భక్తుల చేత అభిషేకాలు మరియు విశేష పూలలంకరణ పుట్టింటి పట్టుచీర సారే ను భక్తులుసమర్పించుకున్నారు,వచ్చిన భక్తుల అందరికీ ప్రజలకు,మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్న ,ప్రసాద%శీ% కార్యక్రమాలను భక్తాదులందరికి ఏర్పాటు చేశారు

# గడియారం ఆసుపత్రి వద్ద ఆక్రమణలు తొలగింపు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాతబస్తీలోని గడియారం ఆసుపత్రి వద్ద రహదారిపై ఆక్రమించి ఉన్న 15 షాపులను గురువారం నగరపాలక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించే ఆక్రమణలను తొలగిస్తున్నట్లు సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్స్ ఎక్విప్మెంట్ ల్యాబ్ ను ప్రారంభించిన: జి సి డి ఓ నాగసులోచన

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 24 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలుగా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇంప్లిమెంటేషన్ చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా గురువారంనాడు నంద్యాల జిల్లా జి సి డి ఓ నాగ సులోచన, స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య, ఒకేషనల్ కోఆర్డినేటర్ మద్దిలేటి లతో కలిసి ఆంధ్రప్రదేశ్ కంప్యూటర్ సిస్టం స్టేషనరీ ఎక్విప్మెంట్ ల్యాబ్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా జి సి డి ఓ నాగ సులోచన మాట్లాడుతూ విద్యార్థులు ఒకేషనల్ విద్య ద్వారా స్వయం ఉపాధి పొందొచ్చని రాష్ట్ర ప్రభుత్వం సిల్క్ డెవలప్మెంట్ కొరకు పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మన పాఠశాల విద్యార్థులు చిన్నప్పుడు నుండే ఒకేషనల్ విద్య అభ్యసిస్తురన్నారు. ఇది రాబోయే భవిష్యత్తులో చాలా ఉపయోగకరమని రానున్న రోజుల్లో జనాభా పెరుగుదల వలన ఉద్యోగ అవకాశాలు ఉండవని వృత్తి విద్య ద్వారా స్వయంగా ఎదగవచ్చని నాగ సులోచన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, పి వీరరాఘవయ్య మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులు ఆచరణాత్మక శిక్షణ మరియు ఉద్యోగ సంసిద్ధను నొక్కి చెబుతాయని వృత్తి విద్యా కోర్సులు వెలుగుకు రేకులుఅ ని మన ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఒకేషనల్ కోర్సులు అధునాతన ఎక్విప్మెంట్ ని గతంలో లేవని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఒకేషనల్ సబ్జెక్టులో ఐటీ/ఐ టీ ఇ యస్ మరియు ఎలక్ట్రిక్స్ %ం% హార్డ్వేర్ సబ్జెక్టులను ఒకేషనల్ టీచర్స్ అశోక్ అక్బర్ బోధిస్తారని ఈ సంవత్సరానికి ఒకేషనల్ ఎడ్యుకేషన్ కు సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ కంప్యూటర్ సిస్టమ్స్ స్టేషనరీ మరియు ఎలక్ట్రానిక్స్ సంబంధించిన ఎక్విప్మెంట్ మరియు స్టేషనరీ పంపిణీ చేశారన్నారు . ఈ యొక్క ఎక్విప్మెంట్స్ ల్యాబ్ ప్రారంభోత్సవాన్ని స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. వీర రాఘవయ్య ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా జి సి డి ఓ నాగ సులోచన మరియు నంద్యాల జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటటువంటి మద్దిలేటి ఒకేషనల్ ల్యాబ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి సంబంధించి నంద్యాల జిల్లా జి సి డి ఓ ఒకేషనల్ విద్య ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కొరకు పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మన పాఠశాల విద్యార్థులు చిన్నప్పటినుండే ఒకేషనల్ విద్య అభ్యసిస్తున్నారు ఇది భవిష్యత్తులో చాలా ఉపయోగకరమని రానున్న రోజుల్లో జనాభా పెరుగుదల వలన ఉద్యోగ అవకాశాలు ఉండవని వృత్తి విద్య ద్వారా స్వయంగా ఎదగవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య మాట్లాడుతూ

వృత్తి విద్యా కోర్సులు ఆచరణాత్మక శిక్షణ మరియు ఉద్యోగ సంసిద్ధను నొక్కి చెబుతాయి అని వృత్తి విద్యా కోర్సులు వెలుగుకు రేకులు అని ,మన పాఠశాలలో ఉన్న ఒకేషనల్ కోర్సులు మరియు ఇంత అధునాతన ఎక్విప్మెంట్ గతంలో లేవని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# కాల్వలకు నీటి విడుదల ఎప్పుడో..



**హొళగుంద. పల్లె వెలుగు జులై 24** తుంగభద్ర డ్యాం నుండి దిగువ (ఎల్ఎల్సి) కాలువకు ఈ నెల 10న నీటిని విడుదల చేశారు. విడుదల చేసి 15 రోజులు అవుతున్న నేటికీ హచ్చోల్లి డిస్ట్రిబ్యూటర్ కాలువలకు నీరు విడుదల కాలేదని ఆంధ్ర, కర్ణాటక రైతులు మండిపడుతున్నారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యంతో కాలువల్లో పూడికను గత మూడు రోజుల నుండి తీస్తున్నారు. ఇంకా 7, 8 రోజుల దాకా ఈ పని కొనసాగించేటట్టున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారు మొలక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే నీరు విడుదల చేయాలని రైతులకు కోరారు.



# 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం..





## రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలంలోని తోట చర్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రజలను కలిసి ఏడాదిలో చేసిన మంచి పనులు వివరించిన

## మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలంలోని తోటచర్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య తో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళలతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ఇదే సమయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టి.. ఏడాదిలో చేసిన మంచిని వివరిస్తున్నామన్నారు. ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు సంతోషంగా స్వాగతం పలుకుతున్నారన్నారు. క్యాబినెట్ సమావేశం నిర్వహించి వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఆమోదం తెలుపుతున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు దాదాపు 10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని చెప్పారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నామన్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి టీజీ భరత్ తమ నియోజకవర్గానికి రావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులు అందరూ సంక్షేమ పథకాలు అందాయని చెబుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు.

# ఏఎస్ఐ లక్ష్మన్న కు ప్రత్యేక ప్రశంస పత్రం.

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం.



**ఆదోని పల్లె వెలుగు జూలై 24** ఆదోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ట్రాఫిక్ ను నియంత్రించడంలో వాహనదారులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించడంలో మంచి నైపుణ్యత ప్రదర్శించిన ఏ ఎస్ ఐ ఆర్ లక్ష్మన్నకు జిల్లా ఎస్పీ ప్రత్యేక వృత్తి నైపుణ్యత ప్రశంస పత్రం అందజేశారు. గురువారం కర్నూల్ లో జరిగిన జిల్లాక్రైమ్ మీటింగ్ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ఆదోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్ లక్ష్మన్న వృత్తి నైపుణ్యత ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం పై పట్టణ ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పక్కృతి వ్యవసాయం గురించి క్షేత్ర స్థాయి సిబ్బందికి మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం.



**ముద్దనూరు జూలై 24 పల్లె వెలుగు** ముద్దనూరు మండలం లోని మండల పరిషత్తు సభా భవనంలో పకృతి వ్యవసాయం పైన ముద్దనూరు సబ్ డివిజన్ లో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎడిఏ కె.రామ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడి ఏ మాట్లాడుతూ మూడు రోజుల్లో భాగంగా రెండు రోజులు శిక్షణా కార్యక్రమం ఒక రోజు క్షేత్ర స్థాయిలో పకృతి వ్యవసాయ పద్దతుల ద్వారా సాగు చేసే పొలాన్ని సందర్శన కార్యక్రమంను ఏర్పాటుచేసినట్లు తెలిపారు.శిక్షణానంతరం సిబ్బంది అందరూ కూడా రైతులతో మమేకమై పకృతి వ్యవసాయ పద్దతులను విస్తరించేవిధంగా పని చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి యస్.పి.యమ్.యూ.సురేష్ కుమార్ మాట్లాడుతూ నేల తల్లిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి అన్నారు.నేల కలుషితం కాకుండా పకృతి వ్యవసాయ పద్దతులను ,సహజ సిద్ద పద్దతులను అనుసరించి పంటలను సాగు చేయాలి అన్నారు.ప్రతి ఒక్క రైతు సహజ సిద్ద పద్దతులను పాటించే విధంగా అవగాహన కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తొండూరు వ్యవసాయ అధికారి కె.రాజు మాట్లాడుతూ రైతులతో సహజ సిద్ద పద్దతులను అనుసరించే విధంగా పంటలు సాగు చేయించాలి అన్నారు.తదుపరి స్థానిక మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పకృతి వ్యవసాయ పద్దతులను ,విధానాలను శిక్షణా కార్యక్రమంలో క్షుణ్ణంగా నేర్చుకొని రైతులకు క్షేత్ర స్థాయిలో అవలంభించేవిధంగా తోడ్పాటునందించాలి అన్నారు.రాబోయే రోజుల్లో సేంద్రియ పద్దతుల ద్వారా పండించే ఉత్పత్తులకు మంచి డిమాండు ఉంటుంది అని తెలిపారు.రైతులకు సహజ సిద్ద వ్యవసాయం లో రాజీ లేని సూత్రాల గురించి వివరించాలి.తదుపరి మాస్టర్ ట్రైనర్ నాగ సుబ్బారాయుడు మాట్లాడుతూ పకృతి వ్యవసాయ పద్దతుల గురించి రైతులకు వివరించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ స్థాయి వ్యవసాయ సహాయకులు ,ఉద్యాన సహాయకులు, ఆత్మ ఏటీఎం, బిటియం,యమ్ పి ఈ లు తదితర అధికారులు పాల్గొన్నారు.




# పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు పై ఎంపీలు గళం విప్పాలి. డివైఎఫ్ఐ



**కడప జిల్లా ఇన్చార్జ్ జూలై 24 పల్లె వెలుగు )** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో రాష్ట్రంలోని ఎంపీ లు కడప ఉక్కు పై గళం విప్పాలని,తదనంతరం ఉక్కు కు నిధులు రాబట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ లు తెలిపారు.గురువారం నాడు కడప ఆర్ కె నగర్ లోని కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం కడప ఉక్కు పైన నిర్లక్ష్యం వహిస్తున్నది అన్నారు.సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు కాలేదు అన్నారు.విభజన హామీ అయిన కడప ఉక్కు పైన కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు నిర్లక్యం వహిస్తున్నది అన్నారు.రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు మారుతున్నా ఉక్కు కు నిధులు రాబట్టడం లో విఫలం చెందాయి అన్నారు.ప్రభుత్వాలు మారుతున్నాయి,ముఖ్యమంత్రులు మారుతున్నారూ,ఉక్కు శిలాఫలకాలకే పరిమితం అవుతున్నాయి అన్నారు.ఉక్కు ను ఎన్నికల హామీగానే చూస్తున్నారు కానీ వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటుకు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు.ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో అయినా రాష్ట్ర ఎంపీ లు కడప ఉక్కు పైన గళం విప్పి నిధులు రాబట్టాలని కోరారు.కడప ఉక్కు కోసం రాబోవు రోజులలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా.నరసింహులు,నగర కార్యదర్శి విజయ్,జిల్లా కమిటీ సభ్యులు విశ్వనాథ్,జిల్లా నాయకులు సునీల్ పాల్గొన్నారు.

# పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు పై ఎంపీలు గళం విప్పాలి. డివైఎఫ్ఐ

**( కడప జిల్లా ఇన్చార్జ్ జూలై 24 పల్లె వెలుగు)** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో రాష్ట్రంలోని ఎంపీ లు కడప ఉక్కు పై గళం విప్పాలని,తదనంతరం ఉక్కు కు నిధులు రాబట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ లు తెలిపారు.గురువారం నాడు కడప ఆర్ కె నగర్ లోని కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం కడప ఉక్కు పైన నిర్లక్ష్యం వహిస్తున్నది అన్నారు.సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు కాలేదు అన్నారు.

# కోసిగి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 24** ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు కమిటీ నుండి కమ్మలదిన్నె వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని యూటీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దావీదు,జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు,కౌలన్న రాష్ట్ర కౌన్సిలర్ యల్లప్ప డిమాండ్ చేశారు.వారు ఎమ్మిగనూరు ఆర్ అండ్ బి ఆఫీసు నందు %ఃజు% నాగరాజు గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు, మంత్రాలయం,కోసిగి,కౌతాళం మండలాల్లో పనిచేసే చాలా మంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ఈ రోడ్డుపై స్కూటర్ పైన బస్సు,ఆటోలలో ప్రయాణిస్తూ ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.రోడ్డు పూర్తిగా గుంతల మయమై,అధ్వాన్నంగా ఉండడం వలన స్కూటర్ పై వెళ్లే ఉపాధ్యాయులు అదుపుతప్పి కింద పడి,ప్రమాదాలకు గురి అవుతున్నారని తెలిపారు.అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు ఈ రోడ్డుపై ప్రయాణించడం వలన తీవ్రమైన బ్యాక్ పెయిన్ తో బాధపడుతున్నారన్నారు.కేవలం 12 కిలోమీటర్ల ప్రయాణానికి 45 నిమిషాల సమయం పడుతుందని,గర్భిణీ స్త్రీలు అలాగే సాధారణ ప్రజానికం,విద్యార్థులు ఈ రోడ్డుపై రోజు ప్రయాణించడానికి తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనానికి వెళ్లాలంటే తప్పనిసరిగా ఈ రోడ్డు ద్వారానే వెళ్లాలని ముఖ్యంగా శ్రావణమాసం నందు జిల్లా నలుమూలల నుండి సుమారు 5 లక్షల మంది ఈ రోడ్డు పై ప్రయాణం చేస్తారని కావున ఇంతటి ప్రాధాన్యత, అవసరత ఉన్న ఈ రోడ్డు నిర్మాణపనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్రి రాజు,లక్ష్మన్న,శివకుమార్,చంద్రపాల్, సుధాకర్,శాంతన్న,మల్లారి నాగరాజు, శాంతిరాజు,శంకరయ్య, రమేష్,నరసింహ, వెంకటేష్,ఫయాజ్,పఠాన్,రవికుమార్ పాల్గొన్నారు.

## కల్వల గ్రామ తుమ్మలచెరువు తూములను కాపాడాలని కోరుతూ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత.

**కేసముద్రం, జులై 24 పల్లె వెలుగు)** కల్వల గ్రామంలోని తుమ్మల చెరువు తూములను కాపాడాలని కోరుతూ గురువారం చెరువు ఆయకట్టు రైతులు కేసముద్రం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. చెరువు తూములకు ఉన్న షట్టర్లు రెండు సంవత్సరాలుగా సరిగా పనిచేయక పోవడంతో చెరువులోని నీరంతా వృథాగా పోతుందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే 200 ఎకరాల ఆయకట్టులో సాగు చేస్తున్న రైతులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, వెంటనే షట్టర్లకు మరమ్మతులు చేయించాలని, లేనిపక్షంలో చెరువులోని నీరంతా బయటకు వెళ్ళిపోయి రైతుల పంటపొలాలకు సాగునీరు అందుబాటులో లేకుండా ఎండిపోయే ప్రమాదముందని తహశీల్దార్ కు రైతులు వివరించారు.

# సోమప్ప సర్కిల్ పేరు అసలు మారదు





**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ని చేనేతలను దూరం చేయాలనే కుట్ర చేస్తున్నారు**
**విభేదాలు సృష్టించదమే కోనేరు పని**
**ప్రజలు కోనేరు నాగేంద్ర చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు,**
**పట్టణం సుందరీకరణలో భాగంగా జాతీయ జెండాను పెడుతున్నాం**
**ఎన్ని తరాలు వచ్చిన సోమప్ప పేరు మర్చిపోయే ప్రసక్తే లేదు**
**టీడీపీ నాయకులు వెల్లడి,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 24 ఎమ్మిగనూరు నడిబొడ్డున సోమప్ప సర్కిల్ పేరు మారుస్తున్నారన్న అపోహాలు ప్రజలు నమ్మవద్దని, సోమప్ప సర్కిల్ పేరు అసలు మారదని, సోమప్ప సర్కిల్ వద్ద 100 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆలోచన చేశారని దాన్ని కోనేరు నాగేంద్ర ప్రసాద్ వక్రీకరిస్తూ, జాతీయ జెండాను పెడితే సోమప్ప సర్కిల్ పోతుందని మాట్లాడడం అవివేకంగా ఉందని టీడీపీ పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, చేనేత టీడీపీ నాయకులు దామా నరసింహులు, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ బండా నరసప్ప, నాయకులు మీనప్ప, ఈరన్న, బుగిడె నాగరాజు, కామర్తి మహేష్, హరి, బీమేష్ లు పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నడిబొడ్డున సోమప్ప సర్కిల్ పేరు ప్రసిద్ధి చెందింది, ఎమ్మిగనూరు మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ కావడం పట్ల సుందరీకరణలో భాగంగా అనేక మార్పులు, చేర్పులు జరుగు తున్నాయన్నారు. ఎన్ని తరాలు వచ్చిన సోమప్ప పేరు మర్చిపోయే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు కోస్గి పంచాయతీ పరిధిలో ఉంటే దాన్ని రప్పించిన మాచాని సోమప్ప, అలాగే మున్సిపాలిటీని అభివృద్ధి చేశారు, వైడబ్యూసిఎస్, టౌన్ బ్యాంకు, స్పిన్నింగ్ మిల్లు, వివర్స్ కాలనీ వంటిది స్థాపించిన వ్యక్తి సోమప్పను మర్చిపోవడం సాధ్యం కాదన్నారు. దుబాయ్ లో కూడా ట్రాన్స్ పోర్ట్ నడిపిన వ్యక్తి సోమప్ప కు పద్మశ్రీ అవార్డు వచ్చిందంన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డికు వివర్స్ ఉన్న పట్టు, ఆదరణ ను ఓర్వలేక దూరం చేయాలనీ కుట్రకు పన్నుతున్నారని మండిపడ్డారు. కోనేరు కులాల మధ్య చిచ్చు పెట్టడమే పనిగా పెట్టుకున్నాడని, టీడీపీకి చేనేతలను దూరం చేయాలనీ ఎన్ని ప్రయత్నాలు చేసిన సాధ్యం కానీ పని, చేనేతలవైపు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అండగా ఉన్నారని స్పష్టం చేశారు. విభేదాలు సృష్టించదమే కోనేరు పనిగా పెట్టుకున్నారని, ప్రజలు కోనేరు లాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు కోరారు. జాతీయ జెండా ఎక్కడైనా నడిబొడ్డున పెడుతారని, హైదరాబాద్ లో గోల్కొండలో పెడితే గోల్కొండ ప్రాధాన్యత తగ్గిందా అంటి ప్రశ్నించారు. ఎమ్మిగనూరుని అభివృద్ధి చేసింది సోమప్ప ఆ తరువాత బీవీ మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. జాతీయ జెండా పెడితే మాత్రాన సోమప్ప సర్కిల్ పేరు కనుమరుగ కాదు కేవలం కొందరూ గిట్టని వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారి ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చేనేత నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

### డ్వామా పిడి ఆది శేషారెడ్డి



రాజుపాళెం మండలం జులై 24 పల్లె వెలుగు ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని ఇందులో అలసత్వం వహిస్తే సంబంధిత సిబ్బందిపైచర్యలు ఉంటాయని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిశేష రెడ్డి అన్నారు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక బహిరంగ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డ్వామాప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సామాజిక తనిఖీల్లో 2024-25 మార్చి నెలకి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను పరిశీలించి సోషల్ ఆడిట్ సిబ్బంది ద్వారా వాటి వివరాలు సేకరించడం జరిగింది అన్నారు ఇందులో లోటుపాట్లను గుర్తించామన్నారు రాజుపాళెం మండలానికి సంబంధించి ఈ పథకం ద్వారా9.35 కోట్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు అందులో ఉపాధి హామీ శ్రామికుల వేతనాలకు పోను మిగతా నిధులు మెటీరియల్ రూపంలో ఉంటాయన్నారు రోడ్లు రైతులకు మినీ గోకులం పూడిక తీత తదితర పనులు చేపట్టడం జరిగిందన్నారు మండలంలోని15 గ్రామా పంచాయతిలకు సంబంధించి సోషల్ ఆడిట్ నివేదికలను పరిశీలించామన్నారు ఈ పథకం అమలులో ఏవైనా తప్పులు ఉంటే చర్యలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి అడిషనల్ పిడి రామలింగేశ్వర్ రెడ్డి జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ జుబేదా విజయ భాస్కర్ డిఆర్డిఏ ఏపీడి వెంకటేశ్వర ప్రసాద్ ఎస్ టి ఎం కొనయ్య ఏపీవోలు వసంత కుమార్ లక్ష్మీనారాయణ ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రమాదకరంగా మారిన అంకిరెడ్డిపల్లి రహదారి

### నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు
### ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



జూలై 24 పల్లె వెలుగు దినపత్రిక దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర నుండి అంకిరెడ్డిపల్లి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రమాదకరంగా మారింది. అంకిరెడ్డిపల్లి గ్రామ వాసులు నిత్యం ఈ మార్గం గుండానే ప్రమాదకరంగా ప్రయాణించవలసి వస్తుంది. ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నా కూడా పట్టించుకోవాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతు చర్యలు చేపట్టాలని అంకిరెడ్డి పల్లి గ్రామ వాసులు కోరుతున్నారు.

## గత రెండు రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మొగుళ్ళపల్లి తహశీల్దార్ జాలీ సునీతా రెడ్డి



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 24 ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల వలన మొగుళ్ళపల్లి మండలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొగుళ్లపల్లి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ. గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, రైతులు పొలాల్లోని విద్యుత్ స్తంభాలను మోటార్లను తాకవద్దని, తడి స్తంభాలను, మోటార్లను తాకడం వలన విద్యుత్ షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాగే రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షం సూచన ఉన్నందున మొగుళ్లపల్లి మండలంలోని చెరువులు, వాగులకు దగ్గరగా నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల ప్రజలందరూ అవసరమైతే తప్ప వర్షంలో బయటకు రావద్దని, జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. పశువులను కరెంటు స్తంభాలకు, ట్రాన్స్ఫార్మర్ లకు దూరంగా కట్టివేయాలని అకాల వర్షాల వలన వరదలు వచ్చి..ఇండ్లలోకి వరద నీరు వస్తే తక్షణమే సహాయం కొరకు తహసిల్దార్ కార్యాలయం చరవాణి నెంబర్ 8897622155 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## శ్రావణమాస ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్ళు

**నేటి నుండి మాసో త్సవాలు ప్రారంభం**
**నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు**
**సోమ, శుక్రవారాల్లో స్వామి వారికి రుద్రాభిషేకం**
**పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**
**కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**



భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి: శ్రావణమాస ఉత్సవాలకు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు ముస్తాబయ్యాయి. రేపు శుక్రవారం జులై 25 నుండి ఆగస్టు 23 వరకు ఆలయంలో ఉత్సవాలు జరగనున్నాయి. పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా సోమ శుక్రవారాల్లో గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వర స్వామికి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నారు.ప్రత్యేక దినాల్లో స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించనున్నారు. నెలరోజుల పాటు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

## సొంతింటి కల కాంగ్రెస్ లిపార్టీ తోనే సాధ్యం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కలపల్లి రాజు. (రాజేశ్వరరావు)



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 24 పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సహకారం అవుతుంది అని ఇల్లు లేని ప్రతి నిరుపేద కు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి గుడిసెలు లేని గృహాలను నిర్మించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారు అని జిల్లా కాంగ్రెస్ నాయకులు తక్కెళ్లపల్లి రాజు అన్నారు. గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ గృహాలకు నేడు లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు మొదటి విడత జమ కావడం,సంతోషంగా ఉందని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ గృహాలు నిర్మించిందని, పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఆశ చూపి ప్రజలను మోసం చేయగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ,అన్ని గ్రామాలకు దళారుల బెడద లేకుండా ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని దీంతో నిరుపేదల సొంతంటి కల నేడు సహకారం ఐన%శీ%దుకు సంతోషంగా ఉందన్నారు.ఇది మొదటి దశ మాత్రమేనని, మరిన్ని దశలలో అన్ని గ్రామాలలోని పేదలకు ఇండ్లు కచ్చితంగా ఈ ప్రభుత్వం మంజూరు చేసి రాష్ట్రంలో గుడిసె లేని గృహాలను చూడడమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ, రూపాయి ఖర్చు లేకుండా మా ఇంటి లేని బాధలను అర్థం చేసుకొని నిజమైన అర్హులను ఎంపిక చేసి మా సొంత ఇంటి కల సహకారం చేస్తున్నందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి.కాంగ్రెస్ ప్రభుత్వానికి, లబ్ధిదారుల ఎంపికలో నిత్యం అర్హులను ఎంపిక చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గారికి,ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

## బి ఆర్ ఎస్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు.




ములుగు జిల్లా ప్రతినిధి జులై 24 (పల్లె వెలుగు న్యూస్) ములుగు జిల్లా బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి.లక్ష్మీ నరసింహారావు, ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి, బడె. నాగజ్యోతి గార్ల ఆదేశం మేరకు.... ఈరోజు బస్టాండ్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన వేడుకను ఏటూరునాగారం బి.ఆర్.ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు.గడదాసు సునీల్ కుమార్ మండల కమిటీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకను ఘనంగా చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్ , తుమ్మ మల్లారెడ్డి , నూతి కృష్ణమూర్తి, కాకులమర్రి ప్రదీప్ రావు గారు, పి ఎ సి ఎస్ చైర్మన్ కూనూరు.అశోక్ గౌడు గారు,తాడూరి.రఘు, దన్నపునేని.కిరణ్, గడేపల్లి.నర్సయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కూనూరు.మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఈసం. రామ్మూర్తి,కుమ్మరి. చంద్రబాబు,లోట పెటల.రాజేష్,అల్లి. శ్రీనివాస్,దొడ్డ కృష్ణ,జాడి.బోజారావు, కాళ్ల.రామకృష్ణ,పల్ల రఘు,కొండగుర్ల. తిరుపతి,ఈసం స్వరూప,గ్యార ఆనంద్, పర్వతాల.ఎల్లయ్య, పి ఎ సి ఎస్ డైరెక్టర్ మాదరి. రామయ్య,వావిలాల. పోశయ్య,దేపాక. శ్రీరామ్,దడిగల.లక్ష్మణ్, కొడాయి.చిన్ని,ఎండి. షఫీ,బాసాని శేఖర్, రామటేంకి.రాజకుమార్, కన్నెబోయిన.రాజు యాదవ్,వావిలాల. ముత్తయ్య,పరికి.వేణు. కటుకూరి.రాఖి, వావిలాల కిషోర్, వావిలాల.రామ్ నర్సయ్య,ఆతుకూరి. రాంబాబు,దేవులపల్లి సమ్మయ్య,వెంకట్ రెడ్డి, బండి.లక్ష్మి,ఆత్కూరిరాంబాబు,దేవులపల్లి,సమ్మయ్య ,అనుముబాబు,అంతటి సంతోష్,గడ్డం బాబు,హరిరాజు,తాటి రమేష్,చామర్తి మనోజ్,తీగల క్రాంతి మరియు బి.ఆర్.ఎస్ పార్టీ అభిమానులు,నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన వేడుకలు...

### బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి.



ములుగు జిల్లా ప్రతినిధి జులై 24 (పల్లె వెలుగు న్యూస్ ) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన గాంధీ పార్క్ వద్ద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. తదనంతరం ములుగు జిల్లా కేంద్రంలో బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ... ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ గారి అడుగుజాడల్లో నడుస్తూ... తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటీఆర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన కూడల్లో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కటింగ్, అన్నదానం , వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక పోమ నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ మండల అధ్యక్షుడు గరిగే రఘు, మాజీ ఎంపిటిసి గండి కుమార్, మాజీ సర్పంచ్ సానికొమ్ము ఆదిరెడ్డి, దాసరి రమేష్, మాజీ ఆత్మ చైర్మన్, దుర్గం రమణయ్య, పార్టీ నాయకులు, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, దొడ్డ వెంకటరెడ్డి, కవ్వంపల్లి బాబు, బైకని సాగర్, ఎండి లియాఖత్ అలీ, రాజ హుస్సేన్, భూక్య అమర్ సింగ్, బైకని ఓదెలు, నేరెళ్ల శంకర్, గడ్డమీద భాస్కర్, దూడబోయిన శ్రీనివాస్, మెరుగు సంతోష్, ఉయ్యాల భద్రయ్య, ఎండి నాజర్ ఖాన్, బల్గూరి నవీన్, మొబ్బిన్, యాకూబ్, ఇరూపవిజయ, నునావత్ రాజశేఖర్, పాడియా చంటి, కోడిపాక మహేందర్, సురేష్ రెడ్డి, కవ్వంపల్లి రాజు, జెట్టి పున్నం, బుట్టి స్వామి, పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల మార్పు కు రాజకీయ పార్టీలు సహక రించాలి :ఆర్డీవో విశ్వనాథ్

ఆళ్లగడ్డ ప్రతినిధిజులై 24, పల్లెవెలుగు ఆళ్లగడ్డ నియోజక వర్గం పరిధి లోని పోలింగ్ కేంద్రాల మార్పు కు, 1200 ఓటర్లు దాటిన కేంద్రాల బైఫార్గెషన్ కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్ డి ఒ విశ్వనాధ్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి అలాగే జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎన్నికల అధికారి అధ్యక్షతన గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో నియోజక వర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

## భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల రామారావు గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు..



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు అలాగే మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతు ఏదన్నా ఉన్నదంటే కేటీ రామన్నని, నిరంతరం పేద ప్రజల తరపున పోరాటం చేసే రామన్నకు ఆ దేవుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, కాబోయే ముఖ్యమంత్రి గారికి,శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకటరావు, మాజీ సర్పంచులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానవేణ రాములు, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు, గడ్డం రాజు గౌడ్, కత్తి రాజు గౌడ్, మల్లారెడ్డి, గుడిమల్ల రమేష్, నరెడ్ల రాజు, యూత్ అధ్యక్షులు అనుముల శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేవునిరి కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ నెంబర్ రహీం, నాయకులు మహమ్మద్ తాజుద్దీన్, రాజేందర్, ఆకినపల్లి చిరంజీవి, శ్రీనివాస్ , రామస్వామి, భద్రయ్య, సాంబయ్య, కేటీఆర్ సేన , బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని:జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం కాటారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, గారే పల్లి సహకార పరపతి సంఘం ఎరువులు దుకాణం, జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రం, చిల్డ్రన్స్ పార్కు, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.గురుకుల పాఠశాలలో 9వ తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూరగాయలు ఓపెన్ గా ఉంచకుండా కప్పి ఉంచాలని సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను ఏ సబ్జెక్టు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. లెక్కలు పీరియడ్ జరుగుతుందని విద్యార్థులు తెలుపగా లెక్కలతో పాటు అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. గారేపల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణం, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు అపోహలు పడొద్దని సూచించారు. ధరలు పట్టిక పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. పాస్ బుక్ లేని రైతులకు ఆదార్ కార్డు నమోదు ద్వారా ఎరువులు ఇవ్వాలని సూచించారు.

జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడారు రోజుకు ఎన్ని జతలు. కుడుతున్నారని, నెలకు ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. బట్టలు కుట్టుటలో మహిళలకు మెళకువలు నేర్పేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్డీఓకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. చిల్డ్రన్స్ పార్కు పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చిన్నారుల పార్కును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ చేపెట్టేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి బాబు, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ నాగరాజు ఎంపిడిఓ బాబు, వ్యవసాయ శాఖ ఈడీఏ శ్రీపాల్, ఎంపీవో వీరస్వామి తదితరులు. పాల్గొన్నారు.






## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ...



**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ (రామప్ప )జులై 24 (పల్లె వెలుగు న్యూస్ )** ఈరోజు వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి గాజుల శ్రీనివాస్ గారి అన్న గాజుల సుధాకర్ గారు నిన్న రాత్రి అనారోగ్యంతో పరమాదించారు. మరణ వార్త తెలియగానే వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి .. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం,విద్యను అందించాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు నాణ్యమైన భోజనం, విద్యాభ్యాసం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, డీసీఓలు, ప్రత్యేక అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో వసతి గృహాలు, పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారు లు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల్లోను, పాఠశాలల్లోను ఆహార నాణ్యతలు పాటించేందుకు ఆహార కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఏదేని ఇబ్బందులతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపేలా కౌన్సిలింగ్ చేయాలని స్పష్టం చేశారు. మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వసతి గృహాల తనిఖీ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు నిరంతరం వసతి గృహాలు,పాఠశాలలు తనిఖీ చేస్తూ భోజన నాణ్యత, విద్యాబోధన పర్యవేక్షణ చేయాలన్నారు. గీజర్లు, ఫాన్స్, లైట్లు ఇచ్చామని నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్రమం తప్పక విద్యార్థుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల ఏదేని ఇబ్బందులకు గురైతే సంబంధించిన అధికారులు బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్,విజయలక్ష్మి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత డీసీఓలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన అధికారి,లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు నిర్వహించాలని :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** ఈ నెల 27న నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారి,లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ. పరిపాలన అధికారి, లైసెన్సుడ్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, 38 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని జివిటిసి కేంద్రంలో వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు అదే రోజు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్య ర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్, సింగరేణి అధికారులకు సూచించారు.మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్



కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో వేగం పెంచాలని తెలిపారు. కాటారం డివిజన్ లోని పైలెట్ మండలాల్లో అన్ని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, లబ్ధిదారులకు అవగహన కల్పించాలని తెలిపారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15వ తేది వరకు అన్ని దరఖాస్తులు విచారణ పూర్తి కావల్సి ఉందని స్పష్టం చేశారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని, నీటి నిల్వల వల్ల దోమల విస్తరణను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల రోడ్డును వెంటనే నిర్మించాలి

### పాఠశాలలో మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలి

### స్థానిక ఎమ్మెల్యే అధికారులు పట్టించుకోవడం లేదు

### మోడల్ స్కూల్ ను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల రోడ్డును వెంటనే నిర్మించాలని పాఠశాలలోని మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బి ఆర్ ఎస్ గణపురం మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకుల బృందం మోడల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 400 మంది విద్యార్థిని విద్యార్థులున్న మోడల్ పాఠశాలలో మరుగుదొడ్లు పని చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా బాలికల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలో ఈ పరిస్థితి ఉందని విమర్శించారు. పాఠశాలకు వెళ్లే రోడ్డుకు శిలాఫలకం వేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. కేవలం శిలపలకాలికే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమవుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డును నిర్మించడంతోపాటు పాఠశాలలోని మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి విద్యార్థులకు వినియోగంలోకి వచ్చేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. స్పందించకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు,గణపురం మాజీ పీ ఏ సిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి,చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్,పిన్నింటి శ్రీనివాసరావు,కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చాడ కృష్ణ స్వామి,గండు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ శబరీష్

**ములుగు జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్‌కు చేరుకుని వివిధ విభాగాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశు భ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్‌లో సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణాధికారిని నియమించి ఆలస్యం కాకుండా కేసు నమోదు చేయాలని సూచించారు. 5%ా% విధానం అమలు పద్ధతులను పరిశీలించి, స్టేషన్ రికార్డుల నిర్వహణలో ప్రతి విభాగానికి ప్రత్యేకంగా ఒకరిని నియమించి పెండింగ్ లేకుండా ఫైళ్ళు పూర్తి చేయాలని ఆదేశించారు. విచారణలో ఉన్న కేసుల్లో స్పష్టమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలనీ, మిస్సింగ్ కేసుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని, కంప్యూటర్ సిబ్బంది పనితీరును సమీక్షించి ఆన్లైన్‌లో అప్డేట్లను వెంటనే నమోదు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకంపై తగిన దృష్టి సారించాలని, మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవా లని, బాధితులను రిహాబిలిటేషన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. సైబర్ మోసాలు, గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. యాక్సిడెంట్ కేసుల్లో స్వాధీనంలో ఉన్న వాహనాలను వాటి యజమానులకు కేసు స్థితిని బట్టి అందజేయాలని, ప్రతి పోలీసు సిబ్బందిని విడివిడిగా ప్రశ్నించి వారి విధులు, వ్యక్తిగత సమస్యలపై ఆరా తీశారు. ఈ తనిఖీలో ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ములుగు సీఐ సురేష్,వెంకటాపూర్ఎస్‌హెచ్ఓ రాజుతదితరఅధికారులు,పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు, యువతకు ఆదర్శప్రాయుడు భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లనిస్తాం





**- ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందొద్దు..**
**- అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు..**
**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**
**- ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం..**
**- సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్..**

**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే భాద్యత నాది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామ రైతు వేదికలో జిల్లా హౌసింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా చిన్నకోడెపాక, బాలయ్యపల్లి, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి(కే), వెంకటేశ్వర్లపల్లి, చెంచుపల్లి గ్రామాల్లోని మొత్తం 79 మంది లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో స్మశాన వాటికలు, వైకుంఠదామాలు కడితే ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్ళలోనే కూలిపోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా, రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డూ ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వలేదన్నారు.

**శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయి..** శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. గురువారం బాలయ్యపల్లి గ్రామంలో పోలీసు శాఖ వారి ప్రోత్సాహంతో గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో గ్రామంలో రూ.1 లక్షా 20 వేల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అంతేకాకుండా, గ్రామాల్లో ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా, ఏదైనా నేరం జరిగితే దోషులను, నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. నేర పరిశోదనలో పోలీసులకు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో, దుకాణాల్లో, కాలనీల్లో ఇండ్ల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## టేకుమట్ల మండలంలో ఘనంగా కే.తారక రామారావు జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంలో భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కేటీఆర్ అభిమానులు పాల్గొని అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.స్కూల్ పిల్లలకు, మరియు బస్టాండ్ ఆవరణలో ప్రజలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంలో టేకుమట్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.మరియు తెలంగాణలో ఐటి రంగంలో ముఖ్యంగా పట్టణాభివృద్ధి రంగంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి, పట్టణంలోని ప్రజలకు మెరుగైన జీవనానికి కృషి చేయడం జరిగిందని మరియు దాదాపు వేలాది నిరుద్యోగులకు ఐటీ రంగంలో ఉద్యోగాలు దక్కడం లో ఎంతో కృషి చేయడం జరిగిందని అని అన్నారు,టేకుమట్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మాజీ ఎంపిటిసిలు ఆది రఘు పోతనవెన ఐలయ్య, బందేల నరేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ సర్పంచులు బిలకంటి ఉమేందర్రావు, ఉద్దామరి మహేష్ యాదవ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి రవీందర్, మమ్మద్ అఫ్జల్ మారం లింగారెడ్డి, గువ్వాడి లక్ష్మణ్, దొడ్ల కోటి, నిమ్మల స్వామి, టేకుమట్ల మండలం యూత్ అధ్యక్షుడు మమ్మద్ అక్రమ్, చేలకని రాకేష్ , జంగంపల్లి సారయ్య, బోనాల సతీష్ కుమార్, నేరెళ్ల సునీల్, బతుల రమేష్ లింగంపల్లి ప్రభాకర్ రావు, సముద్రాల మోదయ్య, కుక్కల చిన్న రాజయ్య, సమ్మయ్య, సాదా మహేందర్, జెట్టి రఘు, పెసర కొండ లక్ష్మణ్, తిప్పనవెన శ్రీకాంత్ మచ్చ రాజయ్య, దేవరాజు, చెరుకు రాజేందర్, బందెల శీను,నాణవేణి కుమార్, గిరవేన భాస్కర్, సొల్లేటి నరేష్, నాగరాజు, చేపూరు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# గిఫ్ట్ ఏ స్మైల్ కే టి ఆర్ బర్త్ డే కానుక

**జ్యోత్స్న ఎంబీబీఎస్ చదువు పూర్తి ఖర్చులను మేమే భరిస్తాం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెల్లడి**

**భూపాలపల్లి జులై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** కాటారం మండల కేంద్రానికి చెందిన గంట వెంకటస్వామి కూతురు గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు కోసం అవసరమయ్యే ఖర్చును తామే భరిస్తామంటూ మంథని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధుకర్ ప్రకటించారు. గురువారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్ " భాగంగా ఎంబీబీఎస్ చదువుతున్న గంట జ్యోత్స్నను కలిసి చదువుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ తన జన్మదినం సందర్భంగా చేసే కార్యక్రమాలు బీద ప్రజల ఆకలి తీర్చేలా ఉండాలని, వారి కళ్లలో ఆనందం కనబడాలని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో బాగంగానే తాము జ్యోత్స్న కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న గత జనవరి మాసంలోనే తన ఎంబీబీఎస్ చదువుకు సాయం చేయాలని కోరుతూ పేదరికం డాక్టర్ కలలకు అడ్డమని పలు పత్రికల్లో సోషల్ మీడియాలో కథనాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో తాము సైతం బీద బిడ్డకు అండగా నిలువాలని ప్రెస్‌మీట్‌లు నిర్వహించామని తెలిపారు. కానీ ఈ నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఓట్లు వేసిన దుద్దిళ్ల కుటుంబం బీద బిడ్డ విషయంలోస్పందించలేదన్నారు. ఇన్ని రోజులు దుద్దిళ్ల కుటుంబం స్పందిస్తుందని వేచి చూశామని, కానీ పేదల కష్టాలు, ఆకలి వాళ్లకు అవసరం లేదని, కేవలం ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి ఓట్లు వేయించుకోవడం తప్ప ఇంకేది అవసరం లేదని అర్థం అయిందన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం వేస్తే ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఓ పేద కుటుంబంలో జరిగే పెండ్లికో, ఎవరైన చనిపోతనో, గరీబు బిడ్డ చదువులో నయా పైసా సాయం చేయలేదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి ఎన్నికల్లో కాటారం మండల ప్రజలు ఆ కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తుంటారని, అలాంటి మండలానికి చెందిన ఓ బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేండ్ల తర్వాత ఓ బీద బిడ్డ తన చదువుకు సాయం చేయాలని కోరడం, అదీ కాటారం కేంద్రంగా దాతల కోసం ఎదురుచూడటం దుద్దిళ్ల కుటుంబానికే అవమానమని ఆయన అన్నారు.



ఓట్ల సమయంలో పేదలపై చూపించే ప్రేమ అధికారం లోకి వచ్చిన తర్వా త ఎందుకు చూపించడం లేదన్నారు. తన తండ్రి ఆశయాలను నెరవేర్చుతానంటూ ప్రతిసారి మాట్లాడు తున్న మంథని ఎమ్మెల్యే తన తండ్రి ఆశయాలు ఏంటో ఇప్పటి వరకు చెప్పలేదని, నియోజకవర్గ ప్రజలను చీకట్లో ఉంచడమే తండ్రి ఆశయమా అని ఆయన అన్నారు. సామాన్య కుటుంబం లో జన్మించిన తాను తన తల్లి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని పదేండ్లుగా సాయం చేస్తున్నానని, సేవ చేయడం అంటే కన్పించాలే కానీ మాటల్లో కాదని ఆయన హితవు పలికారు. ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నిస్తే తనను అంతం చేయాలని చూస్తున్నారని, తాను చనిపోయే వరకు సమాజం కోసమే పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తాను మాట్లాడితే కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ బీసీలు దుర్భాషలాడుతూ మాట్లాడుతున్నారని, తనను తిట్టే సమయాన్ని ఇలాంటి బీదబిడ్డలకు సాయం చేయమని మంథని ఎమ్మెల్యేను అడుగాలని ఆయన సూచించారు.

**బీదబిడ్డను ఆదరించాలనే ఆలోచన చేయరా : జక్కు శ్రీహర్షిణీ రాకేష్, మాజీ జెడ్పీ చైర్మన్** తన ఎంబీబీఎస్ కలను నెరవేర్చాలంటూ సోషల్ మీడియా ద్వారా సాయం కోరిన బీదబిడ్డను ఆదరించాలనే ఆలోచన అధికార పార్టీ నాయకులకు లేదా అని జయశంకర్ భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు. కాటారం మండల కేంద్రానికి చెందిన గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు పూర్తికి అవసరమైన సాయం అందించేందుకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముందుకు రావడం గర్వించదగిందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆమె అన్నారు.

**నాలాంటోళ్లకు సాయం చేస్తా : గంట జ్యోత్స్న, ఎంబీబీఎస్ విద్యార్థి** తాను ఎన్ని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటున్నానో అలాంటి పరిస్థితులు మరొకరికి రాకుండా చూసుకుంటానని ఎంబీబీఎస్ విద్యార్థి గంట జ్యోత్స్న అన్నారు. తన చదువుకు అవసరమైన ఆర్థికసాయం అందించేం దుకు ముందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు రుణపడి ఉంటానని, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ వృత్తిలో చేరిన తర్వాత భవిష్యత్‌లో తనలాంటి వాళ్లకు ఎలాంటి కష్టాలు రాకుండా సాయం అందించేందుకు కృషిచేస్తా. తన కష్టాలను, పేదరికాన్ని గుర్తించి ముందుకు వచ్చి తన కల నెరవేర్చేందుకు సాయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఆదర్శం కేటీఆర్

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.**
**ఘనంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు.**
**- ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, మొక్కలు నాటిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి - ? మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి**



**వెల్దండ జూలై 24 పల్లె వెలుగు దినపత్రిక** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలో జన్మదిన వేడుకలు బాణసంచా కాల్చిన గులాబీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలుబీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ రాష్ట్రంలో యువతకు ఆదర్శమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోలి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆమనగల్లు పట్టణంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ ది అన్నారు.. యువతకు కేటీఆర్ ఆదర్శప్రాయుడని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, కొమ్మగోని వెంకటయ్య గౌడ్, నిరంజన్, ఆనంద్, అశోక్, భీమయ్య గౌడ్, శేఖర్ , నాగులు నాయక్, జోగయ్య ,ఎంఎస్ గౌడ్, కొండల్, వెంకట, రవికుమార్ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూలై 24 పల్లె వెలుగు ప్రతినిధి:** వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నందు కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు 9030632608 కంట్రోల్ రూముకు నంబర్ కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ 24%శ%7 పని చేస్తుందని, ప్రజలు ఏ సమయంలోనైనా ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# స్థానిక ఎన్నికల్లో ప్రజల చూపు బిజెపి వైపు

**ప్రజా సమస్యలే బిజెపిని గెలిపిస్తుంది:- బిజెపి నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు**

**చారగొండ జులై 24 (పల్లె వెలుగు దినపత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండల కేంద్రం సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జెడ్ పి టి సి, స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన పార్టీ పైనే ఉన్నాయి మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తే వారిలో ఒకరిగా



కలిసిపోవాలి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి మన ఐక్యత మన బలం మనం కష్టపడితే విజయం మనదే ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరుతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి . మాజీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ నాయకులు రవి నాయక్ వేణుశర్మగారు,హరిబాబు,కొండల్ వెంకటయ్య, శ్రీకాంత్, నోముల శంకర్ గౌడ్ నోముల లక్ష్మీనారాయణ గౌడ్ రామకృష్ణ గౌడ్ , శ్రీను, ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## పాడి రైతుల సమస్యలు పరిష్కరించండి

### కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్ జూలై 24 (పల్లె వెలుగు దినపత్రిక)** పాడి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతుల సమస్యలు పరిష్కరించే దిశగా విజయ డెయిరీ చొరవచూపాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%వాచీ% రెడ్డి) అన్నారు.గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో నాణ్యమైన పాల సేకరణపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల బిల్లులు సకాలంలో చెల్లించాలని, ప్రభుత్వం అందించే బోనస్ ను పాల బిల్లులతోపాటే జమ చేయాలని కోరారు. రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, పశుగ్రాసం మరియు దాణా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళీ మరియు మేనేజర్ ప్రాణేష్ కుమార్ లను కోరారు.పాడి పశువుల పెంపకంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. సకాలంలో పాల బిల్లులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల అయ్యే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. పాడి రైతుల యొక్క సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, మంగళపల్లి నరసింహ, గంప శ్రీనివాస్, గూదే రాములు,వెంకట్ రాములు గౌడ్, మహేష్, రంగయ్య , జంగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగల్ గిద్ద ఎస్సైగా కే రామకృష్ణ...



**నారాయణఖేడ్ జూలై /24/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామకృష్ణ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన బి సాయిలు బదిలీలో భాగంగా సంగారెడ్డి ట్రాఫిక్కు బదిలీ అయ్యారు దీంతో ఇటీవల నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సై రామకృష్ణ నాగల్ గిద్ద కు వచ్చారు.. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు

## జర్నలిస్టుల ఇంటి బిల్లులు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



**నారాయణఖేడ్ జులై /24/ పల్లె వెలుగు** జర్నలిస్టులకు ఇంటినిర్మాణాల బిల్లు ఇవ్వాలని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికు ఖేడ్ జర్నలిస్టుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ చౌరస్తా వద్ద గల ఎంపీడీఓ కార్యక్రలయం ఎదురుగా గల ప్రభుత్వం 43 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించారు. అప్పటి తహశీల్దార్ జర్నలిస్ట్ లకు ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. పట్టాలు తీసుకున్న జర్నలిస్టులు కేటాయించిన స్థలాల్లో కొందరు ఇంటి నిర్మాణం ప్రారంభించారు. కొందరి ఇంటి నిర్మాణం పూర్తి కాగా మరి కొందరు ఇంటి నిర్మాణం కొనసాగుతుంది. అందుకోసం ఇంటి నిర్మాణాల కోసం బిల్లులు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో బిల్లులు అందేల చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అమృత్, మధుసూదన్ రెడ్డి, వి.పుండరీకం, గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, చోటు, ఎం.ఏ ఖైసర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి జులై 24 (పల్లెవెలుగు దినపత్రిక)** తలకొండపల్లి మండల పరిధిలోని ఆచారి అన్న సేవాసమితి ఆధ్వర్యంలోలిపడకల్ గ్రామాన్నికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గోల్నాం కృష్ణ యాదవ్ గారి తండ్రి గారు గోల్నాం పర్వతాలు యాదవ్ గారు అనారోగ్యం కారణంగా మృతిచేదడం జరిగింది ఈ విషయం తెలుసుకొన్ని మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నగారి పిలుపు మేరకు ఆచారి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో పడకల్ బీజేపీ పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కార్యకర్తలు అందరు కలిపి తమవంతు సహాయంగా 4000/రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పడకల్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## స్థానిక ఎలక్షన్లలో తప్పకుండా గెలుస్తాం-తల్లోజు ఆచారి

**కల్వకుర్తిజులై24(పల్లెవెలుగుదినపత్రిక )** కల్వకుర్తి మండల అధ్యక్షులు శ్రీ నరేష్ గౌడ్ గారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశనికి బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు, నాయకులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బిజెపి నేత మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి కల్వకుర్తి పట్టణం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మండల కార్యశాలలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తల్లోజు ఆచారి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మూడో స్థానానికి పడిపోయిందని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఎట్టి పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లేయమని ప్రజలు తనకు ప్రత్యక్షంగా చెబుతున్నారని ఆచారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ సీనియర్ నాయకులు బండేలా రామచంద్రారెడ్డిరాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేంద్ర గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి పాక్స్ వైస్ చైర్మన్ శ్యామ్ సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి బోడ నరసింహ నర్సిరెడ్డి కిష్టారెడ్డి శక్తి కేంద్ర ఇంచార్జిలు భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వెల్జాల్ గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధి లోపల శ్రీ లక్ష్మీ సుదర్శన నరసింహ యాగం





**తలకొండపల్లి జులై 24 (పల్లె వెలుగు దినపత్రిక)** తలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామం జి నరసింహయ్య శర్మ, జి శ్రీనివాస్ మూర్తి, ఆదిత్యుని మురళీధర్ శర్మ గారి బృందం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది ఈ యాగానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారు, పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ, గారు ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ ముదిరాజ్, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ గారు గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, శతాబ్ది టౌన్షిప్ ఎండి, కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.అంజయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి, మల్లి కేడీ అంబజి, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్, నాయకులు, గ్రామస్తులు, పరిసర గ్రామాల భక్తులు,పి అశోక్ బాబు, ఏ నరేందర్ గౌడ్, టి కృష్ణయ్య గౌడ్, సి. నాగేష్, విష్ణువర్ధన్ యాదవ్, వి శేఖర్, జి విజయ్, సంపత్, యూసుఫ్,పాపయ్య, టి రామచంద్ర రెడ్డి , ఏన్.శేఖర్ , ఎస్ .భాస్కర్, జె.భూపతి రెడ్డి, డి తిరుపతిరెడ్డి, డేవిడ్, రేను రెడ్డి, పి గణేష్, బి యాదగిరి, నరసింహారెడ్డి, ఏ.రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, , టీ ప్రదీప్ రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, జె నరేష్, హరి మోహన్ రెడ్డి, ఏ శ్రీనివాస్ గౌడ్, టి భాస్కర్, శేఖర్ రెడ్డి, గ్రామస్తులు పరిసర గ్రామంలో భక్తులు విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష



**కల్వకుర్తి జులై 24 పల్లవెలుగు దినపత్రిక** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో హనుమాన్ నగర్ కు చెందిన నాగుల పవన్ తండ్రి గణపతి వయసు సుమారు 25 సంవత్సరములు వృత్తి బిజినెస్ ట్రంక్ అండ్ డ్రైవ్ లో. పట్టు పడినందున మూడు రోజులు జలశిక్ష వంద రూపాయలు ఫైన్ విధించి నట్టుగా తెలిపారు మద్యం సేవించి వాహనాలు ఇష్టానుసారంగా నడిపితే అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు

## స్థానిక రిజర్వేషన్లపై బిగ్ అప్‌డేట్.. రేపే రిజర్వేషన్ల ఖరారు..!!




తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి చట్టబద్ధత కల్పనకు పంచాయతీరాజ్ చట్టానికి సవరణలతో త్వరలో ఆర్డినెన్స్ సైతం తీసుకురానుంది. అయితే మొదటి నెల రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని, ఆ తర్వాతి 2 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేసింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం విధించిన గడువు రేపటితో ముగియనుంది. కానీ ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై స్పష్టత రాలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈ నెల 10న రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అనంతరం గవర్నర్కు పంపిన ఆర్డినెన్సు రాజ్ భవన్ నుంచి స్పష్టత రావడం లేదు. దీంతో ఆర్డినెన్స్ ఎప్పుడు జారీ అవుతుంది? రిజర్వేషన్లు ఎలా ఉంటాయి? అనే అంశాలు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. అన్ని రాజకీయ పార్టీల సన్నాహాలతో స్థానిక సంస్థల ఎన్నికల రాజుకుంటున్న నేపథ్యంలో గతంతో పోల్చితే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఏ విధంగా ఉండవచ్చనేది చర్చనీయాంశంగా మారింది. గవర్నర్న్యాయనిపుణుల అభిప్రాయాలు సేకరిస్తున్నారని, ఆర్డినెన్సు నిర్ణయం తెలిపేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని తెలిసింది. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చే అంశంపై కేంద్రం సైతం ఇంత వరకు ఎలాంటి ముందడుగూ వేయలేదు. కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకుల ప్రకటనలు పరిశీలిస్తే ఈ విషయం ఇప్పట్లో తేలదని స్పష్టమవుతున్నది. దీంతో రిజర్వేషన్లపై ఎప్పుడు స్పష్టత వస్తుందోననే ఉత్కంఠ నెలకొంది. పంచాయతీరాజ్ చట్టం%-%2018 ప్రకారం చూస్తే..అన్ని రిజర్వేషన్లు కలుపుకొని 50 శాతానికి లోబడి ఉండాలి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రస్తుతం ఉన్న 22 శాతం రిజర్వేషన్లను, 42 శాతానికి పెంచి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆర్డినెన్స్ తేనుండటంతో.. అందులో పొందుపరిచే అంశాలు, బీసీ జనాభా లెక్కలు, వాటిని బట్టి మారే రిజర్వేషన్లు చర్చనీయాంశమయ్యాయి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు వారి జనాభా ప్రాతిపదికన ఖరారు కానున్నందున వాటి విషయంలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చునని అంటున్నారు. అయితే రిజర్వేషన్లు మొత్తంగా మారిపోయే అవకాశం ఉందని, కాబట్టి ఎస్సీ,ఎస్టీ స్థానాలు కూడా కొంత మేరకు ప్రభావితం కావచ్చునని చెబుతున్నారు. వార్డు స్థానాలు మొదలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ అధ్యక్షులు, జడ్పీ చైర్పర్సన్ స్థానాల వరకు రిజర్వేషన్లలో మార్పులు జరిగే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు.. గతంలో ఉన్న రిజర్వేషన్లు రెండు పదవీ కాలాల (టర్ము) సమయం కొనసాగాయి. ఇప్పుడు ఒకే టర్ము రిజర్వేషన్లు పరిమితం కానున్నాయి. అంటే ఈసారి నిర్ణయించే రిజర్వేషన్లు ఒక టర్మ్ మాత్రమే ఉంటాయన్న మాట. ఈ కారణంగానూ రిజర్వేషన్ స్థానాల్లో అనేక మార్పులు చోటు చేసుకోవచ్చునని అంటున్నారు. **రేపే రిజర్వేషన్ల ఖరారు,** హైకోర్టు తీర్పు ప్రకారం మొదటి నెల రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. దీని ప్రకారం రేపటితో ఆ గడువు ముగియనుంది. అయితే గవర్నర్ ఆమోదం కానీ, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కానీ ఇంతవరకు లభించలేదు. గవర్నర్న్యాయనిపుణుల అభిప్రాయాలు సేకరిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. ఒకవేళ అదే కనుక జరిగితే రేపు గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చు. గవర్నర్ ఆమోదం తెలిపితే రేపే రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంది. మరోవైపు పంచాయతీరాజ్ చట్టం%-%2018 ను సవరించాలని కేంద్రం పై ఒత్తిడి తేవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది. కానీ, అది అంత తొందరగా తేలే అంశం కాకపోవడంతో స్థానిక సంస్థలపై ఉత్కంఠ నెలకొంది. హైకోర్టు తీర్పు ప్రకారం సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున గవర్నర్ ఆర్టినెన్సు ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లయితే కాంగ్రెస్ పార్టీ ప్రకటించే అభ్యర్థుల వరకు రిజర్వేషన్ను అమలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అంటే పార్టీ ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తే కాంగ్రెస్ టికెట్లు 42 శాతం బీసీలకు లభించే అవకాశం ఉంది.

## స్థానిక ఎన్నికలలో బిజెపి అన్ని స్థానాలలో పోటీ చేస్తుంది

### జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి




**కడ్తాల్ జులై 24 (పల్లె వెలుగు దినపత్రిక)** కడ్తాల్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు దోనాదుల మహేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన స్థానిక ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో తల్లోజు ఆచారి గారు దిశ నిర్దేశం చేశారు, ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాబోవు స్థానిక ఎన్నికలలో జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డు సభ్యునిగా అన్ని స్థానాలలో పోటీ చేస్తుంది అని బిజెపి విజయం కోసం కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని కష్టపడి పనిచేసి విజయం కోసం కృషి చేయాలని మాట్లాడినారు ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని నేడు గ్రామాలలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉందని నరేంద్ర మోడీ గారి సహకారంతోనే పల్లెలలో సిసి రోడ్లు, వీధిలైట్లు, వైకుంఠధామాలు, ఇంటింటికి మరుగుదొడ్లు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, పేదలకు ఐదు కిలోల ఉచిత రేషన్ బియ్యం, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు వైద్యం, గ్రామ సడక్ యోజన ద్వారా రోడ్ల నిర్మాణం, సబ్సిడీ ఎరువులు, కిసాన్ సామాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన, పీఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇండ్ల నిర్మాణం, భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు బిజెపి నాయకులకు కార్యకర్తలకు తల్లోజు ఆచారి గారు దిశానిర్దేశం చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కండే హరిప్రసాద్ గారు మాజీ ఎంపీపీ ఎగిరిశెట్టి వీరయ్య గారు కడ్తాల్ ఎన్నికల ఇన్చార్జ్ బక్కి కుమార్ గారు ఎస్టిమోచ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిలాల్ బిజెపి మండల మాజీ అధ్యక్షులు మన్యా నాయక్ బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ,బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు మాలే శ్రీశైలం గౌడ్, బిజెపి నాయకులు దేపావత్ రవి నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శి పొగాకు వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి సంతోజు విక్రమ్ చారి ,జంగం వెంకటేష్ , గడ్డం వెంకటేష్, బల్వంత్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు సిద్ధిగారి కుమార్, సాయి ప్రభు, కర్ణాకర్, దశరథ్ నాయక్, కరుణాకర్ రెడ్డి, రాజు నాయక్, రవీందర్ రెడ్డి, తుప్పరి శీను, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి జులై 24 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా గులాబీ శ్రేణులు తన అభిమానాన్ని అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కట్ చేసి, టపాకాయలతో పుట్టినరోజు వేడుకలు జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కడ్తల్ ,ఆమనగల్లు మరియు తలకొండపల్లి మండలం లో వివిధ గ్రామలాల లో కేక్ కట్ చేసి %ఖు=% గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ గారిది అన్నారు.యువతకు కేటీఆర్ ఆదర్శప్రాయుడని అన్నారు.. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ఆమనగల్ తలకొండపల్లి మండల నాయకులు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ మాజీ జెడ్పిటిసి నరసింహ మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ సర్పంచి లలిత జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి డిసిసి డైరెక్టర్ సింగల్ మీండో చైర్మన్ గంప వెంకటేష్ మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహారెడ్డి లచ్చి రామ్ నాయక్ జోగు వీరయ్య పుట్టారామిరెడ్డి,పత్యానాయక్, శ్రీను నాయక్, పంతునాయక్, శంకర్ నాయక్, కొమ్మగోని వెంకటయ్య గౌడ్, నిరంజన్, సతీష్,ఆనంద్, సైదులు, కొమ్ము ప్రసాద్, శివ కుమార్,అశోక్, భీమయ్య గౌడ్, శేఖర్ , నాగులు నాయక్ ఖలీల్ జోగయ్య వివిధ గ్రామాల నాయకులు, తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల




**అచ్చంపేట జూలై 24 (పల్లె వెలుగు దినపత్రిక)** లింగాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల బిజెపి మండల అధ్యక్షులు గువ్వని నవీన్ గారి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల ఇన్చార్జి వరికుప్పల ఆంజనేయులు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ఇన్‌చార్జి రమేష్ రావు గారు, ఎన్నికల కార్యశాల కన్వీనర్ నాయకప్పు మహేశ్వరం గారు, మాజీ అధ్యక్షుడు యాదగిరి సలేశ్వరం గారు మరియు జిల్లా, మండల బిజెపి పదదికారులు, బూత్ అధ్యక్షులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యశాలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, వ్యూహాలపై చర్చించబడింది. బిజెపి పార్టీ అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తుందని సమావేశంలో తెలియజేయబడింది.

## విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు అందెల



**కందుకూర్ జులై 24 పల్లె వెలుగు దినపత్రిక** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల్ బిజెపి అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావుగారు, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుగారు, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డిగారు, మండల్ ప్రబారి తూళ్ల వీరేందర్ గౌడ్ గారు, హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ లక్ష్మణ్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# పరోక్షసేవగా

## బయలు వీరభద్రస్వామివారి విశేషపూజ

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం జూలై 24 ( పల్లె వెలుగు ) అమావాస్యను పురస్కరించుకుని లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి. ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. ఈ రోజు పరోక్షసేవ ద్వారా 27 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కర్ణాటక, హర్యానా తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాల తోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని,



అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తల ేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 /52 / 53 / లను సంప్రదించవచ్చును

# బిఆర్ఎస్ మండల కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు.



కేసముద్రం, జులై 24 పల్లె వెలుగు ):కేసముద్రం బిఆర్ఎస్ మండల కార్యాలయంలో గురువారం మండల కమిటి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి, మాజీ ఎంపీటీసీల సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్, మాజీ సర్పంచులు సరిత రమేష్, ఎన్నమల్ల ప్రభాకర్, పనికిర కొమరమల్లు, ఏర్పుల కుమారస్వామి, బుర్ర కుమార్, మాజీ వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ జవాబుదారితనం

## డ్వామా పిడి ఆది శేషారెడ్డి



రాజుపాళెం మండలం జులై 24 పల్లె వెలుగు ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని ఇందులో అలసత్వం వహిస్తే సంబంధిత సిబ్బందిపైచర్యలు ఉంటాయని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిశేష రెడ్డి అన్నారు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక బహిరంగ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డ్వామాప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సామాజిక తనిఖీల్లో 2024-25 మార్చి నెలకి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను పరిశీలించి సోషల్ ఆడిట్ సిబ్బంది ద్వారా వాటి వివరాలు సేకరించడం జరిగింది అన్నారు ఇందులో లోటుపాట్లను గుర్తించామన్నారు రాజుపాళెం మండలానికి సంబంధించి ఈ పథకం ద్వారా9.35 కోట్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు అందులో ఉపాధి హామీ శ్రామికుల వేతనాలకు పోను మిగతా నిధులు మెటీరియల్ రూపంలో ఉంటాయన్నారు రోడ్లు రైతులకు మినీ గోకులం పూడిక తీత తదితర పనులు చేపట్టడం జరిగిందన్నారు మండలంలోని15 గ్రామా పంచాయతిలకు సంబంధించి సోషల్ ఆడిట్ నివేదికలను పరిశీలించామన్నారు ఈ పథకం అమలులో ఏవైనా తప్పులు ఉంటే చర్యలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి అడిషనల్ పిడి రామలింగేశ్వర్ రెడ్డి జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ జుబేదా విజయ భాస్కర్ డిఆర్డిఏ ఏపీడి వెంకటేశ్వర ప్రసాద్ ఎస్ టి ఎం కొనయ్య ఏపీవోలు వసంత కుమార్ లక్ష్మీనారాయణ ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

# ఆగస్టులో సోలార్ ఎక్లిప్స్



మంత్రాలయం జూలై24 పల్లె వెలుగు (ప్రతినిధి) 2027 ఆగస్టు 2వ తేదీన పట్టపగలు ప్రపంచమంతా చీకటిగా మారనుందా...! ఔననే శాస్త్రవేత్తలు పేర్కొనడం గమనార్హం. వందసంవత్సరాల తరువాత అరుదైన దృశ్యం. పట్టపగలు రాత్రిగా మారి ప్రపంచం మొత్తం చీకటిగా మారిపోతే మీకు ఎలా అనిపిస్తుంది..? అది కూడా పూర్తిగా 6నిమిషాల పాటు. ఇది కొంత అసౌకర్యంగా అనిపించడం సహజమే. అలాంటి సంఘటన వంద సంవత్సరాల తర్వాత ఇలాంటి అద్భుత సంఘటన ఆవిష్కృతం కానుంది. సూర్యుడు ఆరునిమిషాల పాటు అదృశ్యం అవుతాడని ఖగోళ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. వంద సంవత్సరాల తర్వాత ఇలాంటి అరుదైన దృశ్యం కనిపించనుందని వారు చెబుతున్నారు. అది ఎందుకు..? ఏమిటి అనే వివరాల్లోకి వెళితే.... పట్టపగలు రాత్రిగా మారి ప్రపంచం మొత్తం చీకటిగా మారిపోతే మీకు ఎలా అనిపిస్తుంది..? అది కూడా పూర్తిగా 6 నిమిషాల పాటు ఉంటుంది ఇది కొంత అసౌకర్యంగా అనిపించడం సహజం. అలాంటి సంఘటన వంద సంవత్సరాల తర్వాత ఇలాంటి అద్భుత సంఘటన ఆవిష్కృతం కానుంది. సూర్యుడు 6 నిమిషాల పాటు అదృశ్యం అవుతాడని ఖగోళ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. 100 సంవత్సరాల తర్వాత ఇలాంటి అరుదైన దృశ్యం కనిపించనుందని చెబుతున్నారు. అది ఎందుకు..? ఏమిటి అనే వివరాల్లోకి వెళితే.. అవును, మీరు చదివింది నిజమే.. ఇదేదో ఊహాత్మక విషయం కాదు.. మరో రెండేళ్లలో ప్రపంచం అరుదైన ఖగోళ దృశ్యానికి సాక్ష్యంగా మారనుంది. ఆగస్టు2న సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించనుంది. 2027లో జరగనున్న ఈసూర్యగ్రహణం ఈశతాబ్దంలోనే అత్యంత దీర్ఘకాల సూర్య గ్రహణంగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సంపూర్ణ సూర్యగ్రహణం కారణంగా పగటిపూట మొత్తం ఆకాశం చీకటిగా కనిపిస్తుందని పేర్కొన్నారు. గ్రేట్ నార్త్ ఆఫ్రికన్ ఎక్లిప్స్ అనే పేరుతో ఈ సూర్యగ్రహణం గుర్తింపు పొందనుంది. ఇక రాబోయే వంద సంవత్సరాల వరకు అలాంటి సూర్యగ్రహణం కనిపించదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈగ్రహణంలో చంద్రుడు సూర్యుని పూర్తిగా కప్పివేస్తాడని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# చౌడేశ్వరి అమ్మవారికి వైభవంగా నిర్వహించిన ఆషాఢ అమావాస్య జయంతి ఉత్సవాలు

## అమ్మవారికి డ్రై ఫ్రూట్స్ తో అలకారం చేశారు

## భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు.





పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్ నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో మహర్షి పాఠశాలకు వెళ్లే సమీపంలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పుట్టినరోజు ఆషాఢ అమావాస్య 24వ తేదీ గురువారం రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు ఘనంగా నిర్వహించారు.గంగమ్మ దేవాలయం నుంచి భక్తులు పురవీధులగుండా మేళతాళాలతో తరలి వచ్చి చీర సారే సమర్పించారు. అమ్మవారు డ్రై ఫ్రూట్స్ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది.వడిబయ్యం కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారికి మహిళల ఆధ్వర్యములో పారాయణం పట్టించారు.పూజ అనంతరం తీర్థప్రసాదాలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో బడిగెంచల రఘురామ్ , బడిగెంచలా దామోదర్ , సుబ్బనరసయ్య , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలి

**ఆగష్టు, 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో అనుసంధించాలి- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్**

**జిల్లా కలెక్టర్లతో గురువారం సీఎస్ వీడియో కాన్ఫరెన్స్**

**ఏలూరు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జేసీ పి . ధాత్రిరెడ్డి**



ఏలూరుచీఫ్ బ్యూరో, జూలై , 24 :పల్లె వెలుగు ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. రాష్ట్ర సెక్రటేరియట్ నుండి ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, పీ4, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, ఇతర జిల్లా అధికారులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక పంపిణీ, పేదలకు గృహ నిర్మాణం, విద్యుత్ సరఫరా, తదితర సేవలలో ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆయా సేవల పట్ల ప్రజలు సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యుత్ పంపిణీలో లో ఓల్టేజ్ వంటి ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని, ఉచిత ఇసుక పంపిణీ విధానంలో ప్రజలు ఇబ్బంది కలగని రీతిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గృహ నిర్మాణంలో వారి సమస్యలు తెలుసుకుని, నిర్మాణ సామాగ్రి, సాంకేతిక సహకారం అందించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చూడాలన్నారు. ఆగష్టు, 15 వ తేదీలోగా రాష్ట్రంలో 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు అభివృద్ధి దిశగా పయనించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాల అభివృద్ధికి అవసరమైన 'నీడ్స్ అసెస్మెంట్ సర్వే' నిర్వహించి, వాటిని మార్గదర్శకులకు తెలియజేసి,బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో అనుసంధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శిలా గుర్తింపు అనుసంధానంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు.

జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డీఆర్డీఏ పీడీ ఆర్. విజయరాజు, డిపిఓ కె. అనురాధ, సీపీఓ వాసుదేవరావు, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, జిల్లా పరిశ్రమ కేంద్రం జీఎం సుబ్రమణ్యేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు

## తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మణి



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు జూలై 24 కుప్పం: కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీలో ఎస్సీ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం గురువారం విజయవంతంగా పూర్తి అయింది. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి మణి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని తెలిపారు. అనంతరం చెక్కునత్తం మణి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సహకరించిన స్థానిక బూత్ ఇంచార్జ్ బాలు, వినోద్, పార్టీ అధ్యక్షులు బీరప్ప, వెంకటాచలం లకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి అభినందనలు తెలిపారు.


# హుండీల లెక్కింపు

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం జూలై 24 పల్లె వెలుగు ) (24.07.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 4,17,61,215/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (27.06.2025 నుండి 23.07.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 225 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారు, 11 కేజీల 550 గ్రాముల వెండి అభించాయి. అదేవిధంగా 475 యుఎస్ఏ డాలర్లు, 70 యు.ఎ.ఇ దిర్హామ్స్, 1300 ఓమన్ బైసా, ఇంగ్లాండు ఫౌండ్స్ 2 సింగపూర్ డాలర్లు, 155 - కెనడా డాలర్లు, 305- ఆస్ట్రేలియా డాలర్లు, 40 50 %-% న్యూజిలాండ్ డాలర్లు, 5 - స్కాట్లాండ్ ఫౌండ్స్, 30- ఈరోస్, 1- సౌదీరియాల్స్, 51- కత్తార్ రియాల్స్, 1- మలేషియా రింగిట్స్, 200- ఇథియోపియన్ బిర్, 220 శ్రీలంక డాలర్లు, 160 నేపాల్ రూపాయలు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



# పర్వత గొరిల్లాస్

ఈ అద్భుతమైన జంతువులు భూమధ్యరేఖ ఆఫ్రికా యొక్క ఉష్ణమండల అడవులకు చెందినవి. పర్వత గొరిల్లాస్ మరియు లోతట్టు గొరిల్లాస్ రెండూ దాదాపు పూర్తిగా శాకాహారిగా ఉంటాయి, అయినప్పటికీ అవి కొన్ని సార్లు చీమలు లేదా చెదపురుగులు వంటి కీటకాలను తింటాయి. ఈ అపారమైన, కానీ పిరికి మరియు నిష్క్రియాత్మక జంతువులు, అడవిలో విమర్శనాత్మకంగా ప్రమాదంలో ఉన్నాయి, ప్రధానంగా వేట మరియు వ్యాధి కారణంగా. కృతజ్ఞతగా, జాతుల పరిరక్షణ ప్రయత్నాలు ఈ అందమైన జంతువుల జనాభాను స్థిరీకరించడానికి సహాయపడతాయి. మార్గం ద్వారా, పై మూడవ చిత్రం బేబీ షార్లెట్, ఫిబ్రవరి 14, 2023 న పిట్స్బర్గ్ జంతుప్రదర్శనశాలలో ఇక్కడ జన్మించిన చిన్న గొరిల్లా అమ్మాయి. నేను ఈ రోజు పిట్స్బర్గ్ జంతుప్రదర్శనశాలను సందర్శించాను మరియు చిన్న షార్లెట్ను చూశాను, అతని తల్లి ఇబో తనను తాను అందరి జాతులకు అద్భుతమైన ఉదాహరణగా నిరూపిస్తోంది, ఆమె అందమైన శిశువు యొక్క అద్భుతమైన సంరక్షణను తీసుకుంది.



# వరుణుడి కరుణించడంతో..
# ఉమ్మడి జిల్లాలో విస్తారంగా వానలు





## వానమ్మ రాకతో అన్నదాతలకు సంబరాలు... అంబరానంటిన వేళ

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జులై 24 :** అదును దాటిపోతున్నా వర్షాలు పడకపోవడంతో ఆందోళనకు గురవుతున్న అన్నదాతలపై వరుణుడు కరుణించాడు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. ముఖ్యంగా ఏజెన్సీ జిల్లాలైన ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో జలకళ సంతరించుకుంది. చాలా మండలాల్లో చెరువుల్లోకి వరద నీరు పోటెత్తింది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్షాలు పడటంలేదని రంధీ పడుతున్న రైంతాగానికి ఈ రెండు జిల్లాల్లో మాత్రం కరువు తీరినట్లేనని చెప్పవచ్చు. వరంగల్, హన్మకొండ జిల్లాల్లోనూ మోస్తారు వర్షపాతం నమోదైంది. జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో మాత్రం వరుణుడు కరుణించలేదు. జనగామ జిల్లాలో సగటు వర్షపాతం 18.8మి.మీ. నమోదు కాగా జఫర్‌గడ్ మండలంలో 24.0మి.మీ.వర్షపాతం నమోదు కావడం గమనార్హం. జిల్లాపై వరుణుడు మొహం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షపాతం లోటు అధికంగా ఉండటం, కాలం గతించి పోతుండటంతో పంటల సాగుపై రైతుల్లో దిగులు కనబడుతోంది. మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో జలకళ..! మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గంగారం, గూడూరు, మహబూబాబాద్, బయ్యారం మండలాల్లోని వాగులు పొంగిపొర్లుతున్నాయి. బయ్యారం పెద్ద చెరువు, బయ్యారం అటవీ ప్రాంతంలోని బీఎస్ గుప్త ప్రాజెక్టు మత్తడిపడుతున్నాయి. బయ్యారం మండలంలోని కోయగూడెం, సుద్దరేవు నుంచి కంబాలపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై పంది పంపుల వాగు, మసివాగు రెండు పోటెత్తడంతో సుద్దరేవు గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపై వరద ఉధృతి పెరిగింది. రెండు గ్రామల మధ్య రాక పోకలు గంటల పాటు నిలిచిపోయాయి. బయ్యారం అటవీ ప్రాంతంలోని పందిపంపుల జలపాతం, గూడూరు మండలం సీతానాగరంలోని భీముని పాదం జలపాతం పరవళ్లు తొక్కుతున్నాయి. ములుగు జిల్లాలో తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం, వాజేడు, నూగూరు వెంకటాపురం మండలాల్లో రికార్డు వర్షపాతం నమోదైంది. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. తాడ్వాయి మండలం మేడారం వద్ద జంపన్న వాగు వద్ద క్రమంగా నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతోంది. మంగపేట మండలవ్యాప్తంగా రాత్రి నుంచి కురుస్తున్న వర్షం కారణంగా మల్లూరు, రమణక్కపేట గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల నివాసాల్లోకి వచ్చిన వరద నీరు చేరింది. ఉమ్మడి జిల్లాలో ఇదీ వర్షపాతం లెక్క..! ములుగు జిల్లాలో సగటు వర్షపాతం 103.4మి.మీ.వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా రామప్ప వెంకటపురం మండలంలో 220.7మి.మీ., ఏటూరునాగారం 185.1మి.మీ., మంగపేటలో 146.3మి.మీ., గోవిందరావుపేట మండలంలో 138.1మి.మీ., వర్షపాతం నమోదైంది.మహబూబాబాద్ జిల్లాలో సగటు వర్షపాతం 55.0మి.మీ.లుగా నమోదు కాగా అత్యధికంగా కేసముద్రం మండలంలో 99.5మి.మీ,లు, కొత్తగూడ మండలంలో 92.4 మి.మీ, గంగారం మండలంలో 75.5మి.మీలు నమోదైంది. భూపాలపల్లి జిల్లాలో 53.9మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా రేగొండ మండలంలో 34.9మి.మీ.వర్షపాతం నమోదైంది. వరంగల్ జిల్లాలో సగటు వర్షపాతం 42.5మి.మీ.గా నమోదు కాగా చెన్నరావుపేట మండలంలో అత్యధికంగా 89.2మి.మీ.వర్షపాతం నమోదైంది. హన్మకొండ జిల్లాలో సగటు వర్షపాతం 40.4మి.మీ.వర్షపాతం నమోదు కాగా భీమదేవరపల్లి మండలంలో అత్యధికంగా 128.8మి.మీ.వర్షపాతం నమోదైంది. జనగామ జిల్లాలో సగటు వర్షపాతం 18.8మి.మీ. నమోదు కాగా జఫర్‌గడ్ మండలంలో 24.0మి.మీ.వర్షపాతం నమోదైంది.

## తిండికి గతి లేని దాన్ని నీ కోడలిగా చేసుకోవాలని అనుకుంటున్నావా?

**మంత్రాలయం జూలై24 పల్లె వెలుగు (ప్రతినిధి)**నీకు ముష్టి సంబంధాలు తప్పించి, మంచి సంబంధాలు దొరకవా అని కోపంగా అరిచింది వల్లీ ఆడపడుచు. మాటలు మర్యాదగా రానీ వదినా! నాకొడుకు పెళ్లి ఎవరితో చెయ్యాలో నాకు తెలుసు. మీ నుండి తెలుసుకోవాల్సిన అవసరం లేదు అని సీరియస్ గా చెప్పింది వల్లీ. ఆమె తన అన్నయ్య కూతురు మౌళితో తన కొడుకు సరాగ్ పెళ్లి చెయ్యాలి అని అను కుంటూ ఉంది. చూడు వల్లీ నీ పుట్టింటి వారి స్థోమత ఎలాంటిదో అందరికీ బాగా తెలుసు.మీఅన్నయ్య ఆఫ్ట్రాల్ ఒకరైతు.. కట్నం ఇచ్చి పెళ్లి చేసేంత సినిమా వాళ్లకు లేదు. కట్నం సంగతి సరే, అసలు ఆర్భాటంగా పెళ్లి కూడా చేయలేదు. అలాంటి పేద ఇంటి పిల్లను మా ఇంటి కోడలుగా ఎలా చేసుకోవాలి? నీ మేనకోడలు మౌళిని ఈ ఇంటికి కోడలుగా తెచ్చుకుంటే నలుగురిలో మన కుటుంబ పరువేం అవ్వాలి?” అని అడిగింది వల్లీ వాళ్ళ అత్తయ్య. ఇంట్లో ఉన్న వాళ్ళందరూ కూడా తన మాటకు ఎదురు చెబుతూ ఉండడంతో ఏం చేయాలో తెలియని

స్థితిలో పడిపోయింది వల్లీ. అయినప్పటికీ గుండె ధైర్యం చేసుకొని నా కొడుకు పెళ్లి నాకు నచ్చిన అమ్మాయితో చేయాలని ఒక కన్న తల్లిగా నేను కోరుకోవడం తప్పా? ఎందుకు మీరందరూ అడ్డు చెబుతున్నారు? ఒకప్పుడు మీరు కూడా పేదవాళ్లే కదా. ఇప్పుడంటే అనుకోకుండా మీకు డబ్బులు వచ్చి ధనవంతులుగా మారి పోయారు. నడమంత్రపు సిరి చూసుకుని మురిసి పోకండి. ఈరోజు ఉన్న డబ్బు రేపు ఉంటుందని లేదు. నేను నా మేన కోడలితోనే నా కొడుకుకి పెళ్లి చేస్తాను. మీరేం చేస్తారో చేసుకోండి అని సీరియస్ గా చెప్పి అక్కడ నుండి వెళ్ళిపోయింది వల్లీ. ఆమె తన మాటకు ఎదురు చెప్పడమే కాకుండా, ఏం చేస్తారో చేసుకోమని సవాలు చేయడంతో వల్లి వాళ్ళ అత్తయ్య, ఆడపడుచు ఇద్దరు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. నా మనవడు సరాగ్ నేను చెప్పిన మాట కాదనడు. వాడికి నేనంటే ఎంతో ఇష్టం. వాడు నేను చూపించిన అమ్మాయినే పెళ్లి చేసు కుంటాడు. ఎట్టి పరిస్థితుల్లో కూడా వల్లీ మేనకోడలు మౌళితో వాడి పెళ్లి జరగకుండా చేస్తాను అని స్థిరంగా చెప్పింది వల్లీ వాళ్ళు అత్తయ్య. నేను కూడా ఇప్పుడే సరాగ్ తో మాట్లాడుతానమ్మా. అని చెబుతూ వెంటనే సరాగ్ కి ఫోన్ చేసింది ఆడపడుచు గాయత్రి. హలో అత్తయ్య ఏంటి ఈ టైంలో కాల్ చేశారు? అని అడిగాడు సరాగ్. అతను విదేశాలలో ఉద్యోగం చేస్తూ ఉంటున్నాడు కాబట్టి ఏదైనా ముఖ్యమైన విషయం ఉంటే తప్ప ఫ్యామిలీ వాళ్ళు అతనికి కాల్ చేయరు అని అతనికి బాగా తెలుసు.ఏమీ లేదురా నీతో ఒక విషయంమాట్లాడాలి. నువ్వు చక్కగా చదువుకుని మంచి ఉద్యోగం సంపాదించుకొని సెటిల్ అయ్యావు. వచ్చే నెల నువ్వు ఎలాగో ఇండియాకి వస్తున్నావు కదరా.అందుకే నీకు తగిన సంబంధాలు చూద్దామనుకుం టున్నాము. వీలైనంత తొందరగా నీకు పెళ్లి చేసేస్తే ఒక బాధ్యత తీరిపోతుంది అని నవ్వుతూ చెప్పింది గాయత్రి. అప్పుడే నాకు పెళ్లేంటి అత్తయ్య? ఇంకా నేను లైఫ్ని ఎంజాయ్ చేయాలి అని కూల్ గా చెప్పాడు సరాగ్. గాయత్రి స్పీకర్ ఆన్ చేయడంతో పక్కనే ఉన్న వల్లి వాళ్ళ అత్తయ్య సుందరమ్మ కూడా ఆ మాటలు వింటూ ఉంది. ఏవయసులో జరగాల్సిన ముచ్చట ఆవయసులో జరిగితేనే అందం. నువ్వు ఇంకేం మాట్లాడకు%ౌ%నీకు సంబంధాలు వెతికే పనిలో పడిపోతాను అని ఫోన్ లాక్కుని చెప్పింది సుందరమ్మ. సరే నానమ్మ%ౌ%ఇండియాకి వచ్చాక చూద్దాంలే అని తనకు ఆసక్తి లేనట్టే చెప్పాడు సరాగ్. చూద్దాంలే ఏంట్రా? నేను నీకు అంత తక్కువ అయిపోయానా? నేను చూసిన అమ్మాయిని నువ్వు పెళ్లి చేసుకోవా? ఈ నానమ్మని నువ్వు మర్చిపోయావా?” అని కన్నీళ్లు పెట్టుకుంటూ ఎమోషనల్ బ్లాక్మెయిల్ చేసింది సుందరమ్మ. అబ్బా నాఉద్దేశ్యం అది కాదు నువ్వు చూపించిన అమ్మాయినే పెళ్లి చేసుకుంటాను. సరేనా%ౌ%నువ్వేం టెన్షన్ పెట్టుకోకు నానమ్మ అని చెప్పి ఫోన్ పెట్టేసాడు సరాగ్. అతను అలా భరోసా ఇవ్వడంతో సుందరమ్మ, గాయత్రీల మొహం వెలిగిపోయింది. వల్లీ తన పంతం నెగ్గించుకుంటుందా? సరాగ్ ఎవరిని పెళ్లి చేసుకుంటాడు? తెలుసుకోవాలి అంటే క్లిక్ చేయండి.

## ఏపీలో రెండు మెట్రో ప్రాజెక్టులకు కీలక ముందడుగు

### విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు టెండర్లు పిలవాలని కూటమి ప్రభుత్వ నిర్ణయం
### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమ భాగస్వామ్యంతో ప్రాజెక్టు


ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చనున్నాయి. ఈ దిశగా నేడు కీలక ముందుడుగు పడింది. ఈ రెండు ముఖ్య నగరాల్లో మెట్రో ప్రాజెక్టులకు టెండర్లు పిలిచేందుకు చంద్రబాబు సర్కారు నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. మొత్తం రూ.21,616 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులకు టెండర్లు పిలవనున్నారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.11,498 కోట్లు, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.10,118 కోట్లతో టెండర్లు పిలవాలని నిర్ణయించారు. మొదట ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం పనులకు టెండర్లు ఆహ్వానిస్తున్నారు.




## బంగాళాఖాతంలో అల్పపీడనం... మరింత బలపడే అవకాశం

### ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం
### రాగల 24 గంటల్లో మరింత బలపడుతుందన్న ఐఎండీ
### అమరావతి విభాగం
### ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ

ఉత్తర బంగాళాఖాతంలో ఈ ఉదయం అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని తెలిపింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ పశ్చిమ బెంగాల్, దానికి అనుకుని ఉన్న ఉత్తర ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నాయని వివరించింది. కాగా, ఈ అల్పపీడనంపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అప్ డేట్ ఇచ్చింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.




## భూమికి విత్తుకు అవినాభావ సంబంధం



**మంత్రాలయం జుఃలై 24 పల్లె వెలుగు (ప్రతినిధి)** భూమి మీద పడ్డ ప్రతివస్తువు కుళ్ళి భూమిలో కలిసి పోతుంది. ఒక్క విత్తనానికి మాత్రమే ప్రాణం పోసి పైకి పంపుతుంది. అవి మనకు ఆహారంగా మారుతాయి. భూమాతా ఏమిచ్చి నీరుణం తీర్చుకోవాలి. భూమాతా మేం అందరం మీకు సర్వదా కృతజ్ఞులుగా ఉంటాం. విత్తనానికి మాత్రం ప్రాణం పోసి జీవితాన్ని ఇస్తుంది. సృష్టి ధర్మం అంటే ఇదే కదా.

## బాస్కింగ్



## షార్క్ అతి పెద్దచేప.

**మంత్రాలయం జూలై24 పల్లె వెలుగు (ప్రతినిధి)** బాస్కింగ్ షార్క్ (సెటోర్హినస్ మాగ్జిమస్) 40 అడుగుల (12 మీ) వరకు పెరుగుతుంది. ఇది భూమిపై రెండవ అతిపెద్ద చేప మరియు సముద్రం యొక్క ఉపరితలం వద్ద బాస్కింగ్ ద్వారా తినే విధానం కారణంగా, దాని డోర్సల్ ఫిన్ నీటి నుండి బయటపడటం. ఈదిగ్గజం యొక్క దాణా శైలి ఏమిటంటే, పాచి బాగా అభివృద్ధి చెందిన బ్రిస్టల్ లాంటి గిల్ రేకర్లతో పట్టుకోవడం, దాని నోటి లోపల కనిపించే గిల్ తోరణాల మధ్య విస్తరించి ఉంటుంది.

## ఆదుకున్న చేయే.. ఆపదలో

### దుబాయిలో తెలుగు వ్యాపారి దైన్యం
### వ్యాపారంలో నష్టాలతో పీకల్లోతు కష్టాలు
### కోర్టు కేసులతో ఇండియాకు రాలేని దుస్థితి



### పక్షవాతంతో ఆస్పత్రికే పరిమితమైన కడప జిల్లా వాసి
### ఇండియాకు వెళ్లే మార్గంలేక కన్నీరుమున్నీరు

ఒకప్పుడు డబ్బు, దర్పంతో దుబాయిలో దర్జాగా గడిపిన కడప జిల్లాకు చెందిన తెలుగు వ్యాపారి.. వ్యాపారంలో నష్టాలతో ఒక్కసారిగా పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయారు. వందలాది మందికి దుబాయిలో ఉపాధి అవకాశాలు చూపిన ఆయన.. నేడు పరిస్థితులు ప్రతికూలించి ఆశల సౌధలన్నీ కుప్పకూలగా.. పక్షవాతంతో ఆస్పత్రి మంచానికే పరిమితమయ్యారు. కోర్టు కేసుల కారణంగా స్వదేశానికి కూడా రాలేని తన దయనీయ స్థితిపై కన్నీరుమున్నీరవుతున్నారు. వివరాలివీ.. కడప జిల్లా కమలాపురానికి చెందిన 46 ఏళ్ల సి.దామోదర్‌రెడ్డి మొదట్లో యూఏఈలో ఉద్యోగం చేసే వారు. తర్వాత సొంతంగా అనేక వ్యాపారాలు ప్రారంభించారు. తన ప్రాంతానికి చెందిన సుమారు 400 మందికి దుబాయి, షార్జా తదితర ప్రాంతాల్లో మంచి మంచి ఉద్యోగావకాశాలు కల్పించారు. ఈ క్రమంలో దామోదర్‌రెడ్డి షార్జాలో ఒక డయాగ్నోస్ సెంటర్‌ను ప్రారంభించి వివాదంలో ఇరుక్కుని నష్టాలను చవిచూశారు. ఇతర వ్యాపారాల్లోనూ అనుకోకుండా నష్టాలు రావడంతో అప్పులపాలయ్యారు. భవనాల అద్దె కోట్లలో పేరుకుపోవడంతో వాటి యజమానులు దామోదర్ రెడ్డిపై కేసులు వేశారు. దీంతో అప్పులు తీర్చాలని కోర్టు ఆదేశిస్తూ.. అప్పులు చెల్లించేవరకు దేశం విడిచి వెళ్లకుండా ఆంక్ష విధించింది. ఆయన కుటుంబ సభ్యులంతా ఇండియాలో ఉండగా, ఆయన ఇక్కడ ఒంటరిగా మిగిలారు. ఒక వైపు ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ, మరోవైపు స్వదేశానికి తిరిగి వెళ్లే అవకాశం లేక మానసికంగా కుంగిపోయిన దామోదర్‌కు పక్షవాతం వచ్చి మాట పడిపోయింది. కుడి చేయి, కాలు పని చేయక, నిస్సహాయ స్థితిలో నాలుగు నెలలుగా దుబాయిలోని ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పలకరించేవారు కూడా లేకపోవడంతో స్వదేశానికి వెళ్లి చికిత్స చేయించుకోంటానని దామోదర్ రెడ్డి కన్నీరుమున్నీరవుతున్నా ఆయనపై నిషేధం ఉండడంతో ఆయన కోరిక నెరవేరడంలేదు.

## అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత 112 మంది పైలట్ల సిక్‌లీవ్

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం ఆ సంస్థకు చెందిన 100 మందికి పైగా పైలట్లు సిక్‌లీవ్ తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. గత నెల 12వ తేదీన ప్రమాదం సంభవించిన తర్వాత ఎయిరిండియాలో సిక్ లీవ్‌ల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాలుగు రోజుల వ్యవధిలో సెలవులు తీసుకున్న వారి సంఖ్య 112కు చేరుకుందని వెల్లడించింది. సిక్ లీవ్ తీసుకున్న వారిలో 51 మంది కెప్టెన్లు (పైలట్ ఇన్ కమాండ్), 61 మంది పైలట్లు (ఫస్ట్ ఆఫీసర్లు) ఉన్నారని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ లోక్‌సభకు తెలియజేశారు. 2023లో విమానయాన సంస్థలకు జారీ చేసిన నోటీసుల గురించి కూడా ఆయన లోక్‌సభకు వివరించారు. సిబ్బందికి వైద్య పరీక్షల

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com